నవతెలంగాణ
మెదక్
1
గురువారం | 06 మార్చి 2025 | www.navatelangana.com

వృత్తి వ్యాపార లైసెన్స్ ఫీజులు వెంటనే చెల్లించాలి

రెండు షోరూంలు సీజ్



నవతెలంగాణ-జోగిపేట : ఆందోల్ జోగిపేట పురపాలక సంఘము పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు 2024-25 సంవత్సరానికి సంబంధించిన వృత్తి వ్యాపార లైసెన్స్ తీసుకోని వారు వెంటనే తీసుకోవాలని మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ సూచించారు. గతంలో తీసుకున్న వృత్తి వ్యాపార లైసెన్స్ రెన్యువల్ చేసుకొనుటకు గడువు ముగుస్తున్నందున వెంటనే షాపు లైసెన్సు రెన్యువల్ చేసుకొని అపరాధ రుసుము పడకుండా జాగ్రత్త పడాలని అయన సూచించారు. బుధవారం పట్టణంలోని గత సంవత్సరం నుంచి లైసెన్సు రెన్యువల్ చేయని షాపులను (వరుణ్ మోటార్స్, నందిని షోరూం) టాస్క్ ఫోర్సు టీం సీజ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పురపాలక సంఘము యొక్క టాస్క్ ఫోర్సు టీం వృత్తి వ్యాపార లైసెన్సులపై ఆకస్మిక తనిఖీలలో లైసెన్సు లేనియెడల పురపాలక చట్టము -2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారీ జరిమానా విధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బి.శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ ఖయముద్దిన్, జవాన్ రాజశేఖర్, మినిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ విషయంలో రైతులకు అవగాహన

ప్రజా సంఘాల పోరాట వేదిక కె రాజయ్య



నవతెలంగాణ-గుమ్మడిదల : డంపింగ్ యార్డ్ విషయంలో ప్యారానగర్ రైతులకు ప్రజా సంఘాల పోరాట వేదిక కె రాజయ్య అవగాహన కల్పించారు. జిల్లా రాష్ట్రవ్యాప్తంగా డంపింగ్ యార్డ్ నిరవధిక సమ్మెలు చేస్తున్నప్పటికీ గ్రామస్తులు మహిళలు రైతులు నిరవధిక సమ్మెలో పాల్గొనడం లేదని గ్రామానికి చెందిన రైతులు రాజయ్య దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన ప్యారా నగర్ గ్రామస్తులతో మాట్లాడుతూ... డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల గుమ్మడిదల మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలతో పాటు ముఖ్యంగా నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ గ్రామస్తులు భారీగా నష్టపోయే వాస్తవాలను వారికి సూచించారు వెంటనే నల్లవల్లి గ్రామంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొని సమ్మెను మరింత ఉధృతం చేయాలని సూచించారు. సమ్మె నిర్వహిస్తున్న వారికి సిపిఎం అండగా ఉంటుందన్నారు. కానీ ప్రస్తుతం డంపింగ్ యార్డ్ నిలిపివేసేంతవరకు నిరవధిక సమ్మెలు నిరసనలు కొనసాగుతూ ఉండాలని తెలిపారు కార్యక్రమంలో నర్సింలు, నాగేశ్వరరావు, రామకృష్ణ, రాజయ్య, మల్లేష్ గౌడ్, ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులంటే ప్రభుత్వానికి అంత నిర్లక్ష్యమా.

కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలి
7న కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి
సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు.



నవతెలంగాణ-చౌటకూర్/కంది

రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు డ్రాఫ్ట్ జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు డిమాండ్ చేశారు. మార్చి 1 నుంచి 7వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపెయిన్ జరుగుతుంది. ఇందులో భాగంగా బుధవారం సంగారెడ్డి జిల్లాలోని చౌటకూర్ మండలం శివ్వంపేట గాగ్రామ శివారులోని సీబీఎల్ పరిశ్రమ కార్మికులకు, కంది మండలంలోని జూల్‌కల్ పరిధిలో గల ఎంకేవై, శ్రీచక్ర, క్లెర్ తదితర పరిశ్రమ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ సమావేశాలు నిర్వహించారు. చౌటకూర్ మండలంలో జరిగిన సమావేశంలో సాయిలుతో పాటు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.బాగారెడ్డి, సిఐటియు నాయకులు ప్రసన్న రావు, దేవరాజ్, విట్టల్, లక్ష్మణ్, సురేష్, రమేష్, చంద్రయ్య తదితరులు పాల్గొనగా, కంది మండలంలో జరిగిన సమావేశంలో సిఐటియు నాయకులు నాగభూషణం సత్యనారాయణ, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాలలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు మాట్లాడుతూ జిల్లాలో సుమారు 5 లక్షల మంది కార్మికులు కష్టపడి పని చేస్తున్న పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం అమలు కావడం లేదన్నారు. కష్టపడి సంపాదన సృష్టిస్తున్న కార్మిక వర్గం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించడం లేదన్నారు. కార్మికులు అంటే అంత చిన్న చూపా అని ప్రశ్నించారు. చాలా సంవత్సరాల నుంచి కనీస వేతనాలు పొందక, ప్రభుత్వం జీవోలను అమలు చేయక పోవడంతో పెరుగుతున్న ధరలకనుగుణంగా సవరణలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు కార్మికుల కోసం పట్టించుకోలేదని, మేము అధికారంలోకి వస్తే కార్మికుల సౌకర్యాలు మెరుగుపరుస్తామని చెప్పిన కాంగ్రెస్ సంవత్సరం దాటిన ఇప్పటికీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని అందుకే కనీస వేతనం కోసం పోరాటానికి సిద్ధమన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమానికి కార్మికులు సిద్ధంగా ఉన్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంప్లాయిమెంట్స్ డ్రాఫ్ట్ కనీస వేతన జీవోలను సవరించాలని ఈ నెల 7న జరిగే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



భారీగా గంజాయి పట్టివేత





- సెప్టిక్ ట్యాంకర్‌లో తరలిస్తున్న 205 కేజీల గంజాయిని పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్
- ఏఓబీ నుంచి మహారాష్ట్రకు అక్రమ గంజాయి రవాణా
- గంజాయి విలువ రూ.1.02 కోట్లు
- వివరాలు వెల్లడించిన జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జె.హరికిషన్



నవతెలంగాణ-పటాన్‌చెరు

శతకోటి ఉపాయాలకు అనంతకోటి మార్గాలు అన్నట్లు.. గంజాయి రవాణను ఎక్సైజ్ పోలీస్‌లు ఎక్కడిక్కడ అడ్డుకుంటున్నా అక్రమార్కులు ఎక్సైజ్ పోలీసుల కళ్ళు కప్పి ఎవరికి ఎలాంటి అనుమానం రాదని సినీ తరహాలో సెప్టిక్ ట్యాంకర్‌లో ఒరిస్సా సరిహద్దుల నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న గంజాయి ముఠాను జిల్లా టాస్క్ ఫోర్స్ టీం గుట్టు రట్టు చేసింది. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ రెండు వద్ద బుధవారం సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనంలో గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేయగా పారిపోతున్న ఫైనాన్సర్‌ను కామారెడ్డి జిల్లా పిట్లం సమీపంలో ఎస్‌టీఓ అధికారులు పట్టుకున్నారు. బుధవారం సాయంత్రం పటాన్‌చెరు ఎక్సైజ్ కార్యాలయంలో మెదక్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జె.హరికిషన్ వివరాలను వెల్లడించారు. ఏఓబీ చిత్రకొండ ప్రాంతం నుంచి మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన దీపక్ నాగ్‌నాథ్ గోయ్ అనే వ్యక్తి నారాయణఖేడ్ ప్రాంతవాసి భీమ్‌సింగ్ మాధవ్ వ్యక్తికి చెందిన సెప్టిక్ ట్యాంక్‌ను తీసుకవెళ్లి అందులో గంజాయిని తరలించడానికి మాస్టర్ ప్లాన్ వేశారు. సెప్టిక్ ట్యాంక్‌లో ఎవ్వరికి అనుమానం రాకుండా గంజాయి పెట్టి, గంజాయి కనిపించకుండ చెత్త, ప్లాస్టిక్, పని స్థలాల్లో వాడే హెల్మేట్లు కప్పి గంజాయిని భద్రాచలం, సూర్యపేట మీదుగా అవుటర్ రింగ్ రోడ్డుపై నుంచి తరలించేందుకు యత్నించాడు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ 2 వద్ద జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానంతో సెప్టిక్ ట్యాంకర్ క్లీనర్‌ను తనిఖీ చేయగా 205 కిలోల గంజాయి పొట్లాలు బయటపడ్డాయి. ఆంధ్ర, ఒడిశా సరిహద్దు నుంచి మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్న భీం సింగ్, దీపక్ నాగ్‌నాథ్ ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించామని చెప్పారు. గంజాయి విలువ సుమారు కోటి రెండు లక్షలు ఉంటుందన్నారు. చాకచక్యంతో పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకున్న సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్ టీంను అభినందించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణెమ్మ, పటాన్‌చెరు ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్, జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ దుబ్బాక శంకర్, ఎస్ఐ హన్మంత్, సిబ్బంది అరుణ్ జ్యోతి, రాజేష్, అంజిరెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

అతిథి గృహమా?...అద్దె భవనమా.?

- మరి ఇంత దారుణమా అటువైపు కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు





నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని బుదేరా గ్రామ శివారులో గల ముంబై జాతీయ రహదారి పక్కన గల ప్రభుత్వ స్థలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ విశ్రాంతి భవనం నిర్మించింది. ప్రభుత్వ విశ్రాంతి భవనం నిర్మాణం చేపట్టి విశ్రాంతి భవనంలోకి కావలసిన సామాగ్రి సైతం గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంతేకాకుండా గత ప్రభుత్వంలో ఆందోల్ అప్పటి (మాజీ) ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సంబంధిత అధికారులతో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పలు అభివృద్ధి పనులపై పలుమార్లు సమావేశాలు సైతం నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఏడాది పాటు ప్రభుత్వ విశ్రాంతి భవనం వైపు కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెత్తి చూడలేరు. ఇటీవల మండలంలోని బుదేరా మహిళ డిగ్రీ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించేందుకు పనులు చేపట్టేందుకు పశ్చిమబెంగాల్ నుంచి సుమారు 30-35 మంది కూలీలను తీసుకువచ్చారు. మహిళ డిగ్రీ కళాశాల చుట్టుపహారా నిర్మాణం విద్యార్థుల కోసం అనేది బాగుంది. అంతవరకు అంత బాగానే ఉంది కానీ అసలు కథ ఇక్కడే మొదలయ్యింది. పశ్చిమబెంగాల్ నుంచి పనులు చేసేందుకు వచ్చిన కూలీలను అతిథి భవనంకు సంబంధించిన అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ విశ్రాంతి భవనంలో అత్తగారింట్లో ఉంచినట్లు ప్రభుత్వ విశ్రాంతి భవనంలో కూలీలను ఉంచడంపై మండల వాసులు సంబంధిత వ్యక్తులపై తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రభుత్వ సొమ్ముతో నిర్మాణం చేపట్టిన ప్రభుత్వ అతిథి గృహంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ మండలంలోని కొంతమంది అధికార పార్టీ నాయకులు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలను విశ్రాంతి భవనంలో ఉంచుతున్న వ్యక్తులపై ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని మునిపల్లి మండల వాసులు ఉన్నత అధికారులను కోరుతున్నారు. కూలి పనులు చేసే వారికి ప్రభుత్వ విశ్రాంతి భవనంలో ఉంచడం ఏందని మండల వాసులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంత మీ రాజ్యమేనా ప్రభుత్వ విశ్రాంతి భవనం ఎందుకు నిర్మిస్తారో ఆ మాత్రం అధికారులకు తెలియవా, తెలవకుండా ఎలా విధులు నిర్వహిస్తున్నారని అధికారుల తీరుపై మండిపడుతున్నారు. పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోని ప్రభుత్వ విశ్రాంతి భవనం పేకాటకు అడ్డగా మారింది. విశ్రాంతి భవనంలో ఉంటున్న పశ్చిమబెంగాల్‌కు చెందిన కూలీలు విశ్రాంతి భవనంలో ఉంటూ విశ్రాంతిభవనాన్ని పేకాటకు అడ్డగా మార్చుకుంటున్నారు. కూలీలు నిత్యం ప్రభుత్వ అతిథి గృహంలో రాత్రి సమయంలో పేకాట ఆడుతున్నారు. అధికారి సైతం అటువైపు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు మండిపడుతున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి

ప్రభుత్వ విశ్రాంతిభవనంలో అద్దె భవనంలో మాదిరిగా కూలీలను ఉంచుతున్న వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు. మండల పరిధిలోని బుదేరాలోని ప్రభుత్వ భూమిలో అప్పటి ప్రభుత్వం రూ. 87లక్షలతో విశ్రాంతిభవనం నిర్మాణం చేపట్టి లక్షల రూపాయలు విలువ చేసే సామాగ్రి సైతం ఏర్పాటు చేశారు. కూలీలు విశ్రాంతిభవనంలో ఉంటే విశ్రాంతిభవనం పూర్తిగా దెబ్బతింటుందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విశ్రాంతి భవనంలో కూలీలను ఉంచిన వ్యక్తులపై చర్యలు తీసుకొని విశ్రాంతి భవనంలో ఉంటున్న కూలీలను ఖాళీ చేయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కనీస వేతననాల పెంపు కోసం సీఐటీయూ రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

- పెరుగుతున్న ధరలకనుగుణంగా రూ.26 వేలు ఇవ్వాలి
- పాత జీవోల స్థానంలో కొత్త జీవోలు ఇవ్వాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ-జహీరాబాద్

కనీస వేతనాలు అమలు పరచడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. బుధవారం జహీరాబాద్ లోని మహీంద్రా ట్రాక్టర్ పరిశ్రమలో సీఐటీయూ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు అవుతున్న కనీస వేతనాలు పెరుగుతున్న ధరలతో సరిపోక కార్మికులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తక్షణమే పెరిగిన ధరలకనుగుణంగా కనీసం రూ.26 వేలకు పెంచాలని, వేతనాల పెంపుకోసం సిఐటియు రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపడుతుందన్నారు. 11సంవత్సరాలు అయినా కనీసం పాత జీవోల స్థానంలో కొత్త జీవో లను కూడా ఇవ్వడం లేదన్నారు. కేవలం ప్రభుత్వాలు పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తల కోసం కార్మికులను మోసం చేయడం సిగ్గుచేటని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కార్మికులు ఉత్పత్తి చేస్తే ఉత్పత్తి జరుగుతుందని కార్మికులను కాదని పెద్దల కోసం పనిచేయడం సరైనది కాదన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఒకటో తేది నుంచి ఏడో తేది వరకు పెద్ద ఎత్తున కర్మికులను సమీకరించి ఆందోళనలను చేస్తున్నామని, కార్మికుల వేతనాలు పెంచక పోతే, కొత్త జీవోలు ఇవ్వకుంటే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. కనీస వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న క్యాంపెయిన్‌లో సీఐటీయూ కార్యకర్తలు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గణేష్, జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్, యూనియన్ ప్రధాన కార్యదర్శి గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, నాయకులు వంశిక్రిష్ణ, బాబు, ఇస్మాయిల్, సురేష్, శ్రీకాంత్, తదితరులున్నారు.

గీతంలో ఘనంగా ప్రారంభమైన 'గస్టో'

- లాంఛనంగా ప్రారంభించిన ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత షబ్బీర్ అలీ
- ఉత్సాహంగా పాల్గొంటున్న పలు కళాశాలల జట్లు







నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో 'గస్టో-2025' పేరిట నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్ విశ్వవిద్యాలయ వార్షిక క్రీడా పోటీలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ నిర్వహిస్తున్న ఈ ఉత్సాహ భరితమైన క్రీడాతత్వం, జట్టు కృషి, పోటీ స్ఫూర్తి గీతం చుట్టుపక్కల ఉన్న ఔత్సాహిక క్రీడాకారులందరినీ ఒకచోటకు చేర్చింది.ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత, భారత ఫుట్ బాల్ జట్టు మాజీ కెప్టెన్ షబ్బీర్ అలీ సాంప్రదాయ జ్యోతి ప్రజ్వలన చేసి, గస్టో-2025 క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. తన స్ఫూర్తిదాయకమైన ప్రసంగంలో, షబ్బీర్ అలీ, క్రీడల పట్ల గీతం నిబద్ధతపై ప్రశంసలను కురిపించారు. 'నేను గస్టో గురించి చూసినప్పుడు, క్రీడా పోటీల నిర్వహణ కోసం గీతం పలు కమిటీలను నియమించడం చూసి ఆశ్చర్యపోయాను. ఇన్ని కమిటీలను వేయడం మరెక్కడా చూడలేదు. ఈ పోటీల నిర్వహణ కోసం నిర్వాహకులు తీసుకున్న జాగ్రత్తలు నిజంగా ప్రశంసనీయం. ఈ విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు, వారి కుటుంబాలకే కాకుండా, వారు చదివే విద్యా సంస్థలు, దేశానికి కూడా అవార్డులు తెస్తారని తాను విశ్వసిస్తున్నాను' అని వ్యాఖ్యానించారు. క్రీడలలో తన ప్రయాణం తన జీవితాన్ని తీర్చిదిద్దిందని చెప్పిన అలీ, ఆయా పోటీలలో పాల్గొనే వారందరూ తమ ఉత్తమమైన ప్రతిభను ప్రదర్శించాలని ప్రోత్సహించారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పోటీతత్వాలను కొనసాగిస్తూ, గొప్ప విజయాలను అందుకోవాలని షబ్బీర్ అలీ అభిలషించారు. కాగా, ముఖ్య అతిథి షబ్బీర్ అలీని గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణ రావు చౌదరి తదితరులు దుశ్శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. షబ్బీర్ అలీ వంటి విశిష్ట అతిథి గస్టో ప్రారంభోత్సవంలో పాల్గొనడం ముదావహమని డీవీవీఎస్ఆర్ వర్మ అన్నారు. మండుతున్న ఎండను కూడా లెక్క చేయకుండా పోటీలలో గెలుపొందాలనే స్ఫూర్తితో గత కొంత కాలంగా క్రీడా మైదానంలో సాధన చేస్తున్న క్రీడాకారులను ఆయన అభినందిస్తూ, వారు భవిష్యత్తు ఛాంపియన్లుగా విజయం సాధించాలని ఆకాంక్షించారు. గస్టోలో భాగంగా, క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, త్రోబాల్, చెస్, పవర్ లిఫ్టింగ్, బాస్కెట్ బాల్ వంటి ఉత్తేజకరమైన క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొనేందుకు సిద్ధార్థ, ఎంజీఐటీ, ఎంఎల్ఆర్డీ, భవన్స్, లయోలా అకాడమీ, మహీంద్రా, నిక్ మర్, కేఎల్ యూ, వీఎన్ఆర్ వీజేఐఈటీ, గీతం వంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకుని, ఆయా పోటీలలో తమ ప్రతిభను పరీక్షించుకుంటున్నారు. తొలుత, విద్యార్థిని శ్రావ్య ఆలపించిన గణేష వందనంటీ శరణ్య, మంజూష, తరుణి, గాయత్రి, మాన్వితల మంత్ర ముగ్ధులను చేసే శాస్త్రీయ నృత్యంతో గస్టో ప్రారంభోత్సవ కార్యక్రమం ఆరంభమైంది. ఉత్సాహం, స్నేహభావం, అవిశ్రాంత దృఢ సంకల్పంతో యువ అథ్లెట్లు తమ ఐక్యత, నైపుణ్యాలను ఆయా క్రీడా పోటీలలో ప్రదర్శిస్తున్నారు. శుక్రవారం వరకు ఈ టోర్నమెంట్ కొనసాగనున్నది.

రాయితీతో అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.
- హెచ్‌ఎండిఏ , మున్సిపాలిటీల అధికారులతో కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ-సంగారెడ్డి

అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు ఈ నెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకుంటే 25 శాతం రాయితీ లభిస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధ వారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో హెచ్‌ఎం డిఏ పరిధి, జిల్లా లోని మున్సిపాలిటీల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీక రణలో అనుమానాలు ఇబ్బందులు ఎదురైతే సంబంధిత మున్సిపల్ కార్యాలయాల్లోని హెల్ప్ డెస్కులో సంప్రదిం చాలని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు. గత సెప్టెంబర్ 20 24 లో ప్రభుత్వం జారితే చేసిన మార్గదర్శకాలు ప్రకారం కొన్నిదం ఖాస్తులు క్రమబద్ధీకరణ జరిగినట్లు తెలిపారు. ఎల్ఆర్ ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు . ఎల్ఆర్ఎస్ ప్లాస్ట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుమ చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చున్నారు. ఎల్లారాస్ దరఖాస్తు ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు కనుబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములు 25% మినహాయింపు ఉంటుందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నీ నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు స్వీకరించి ఎల్ఆర్ఎస్ కోసం మునిసిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ లేఅవుట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఈనెల 31 వరకు ప్రభుత్వ అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలి అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు ప్రాపర్టీ టాక్స్ వసూలు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా లో ని 12 మున్సిపాలిటీల అధికారులు బిల్లు కలెక్టర్లతో ప్రతిరోజు రివ్యూ నిర్వహించాలన్నారు. ప్రాపర్టీ టాక్స్ వాటర్ బిల్స్ 100% వసూలు చేయాలన్నారు బిల్ కలెక్టర్ లు రోజువారి టార్గెట్ పూర్తి చేయాలన్నారు. టార్గెట్ పూర్తి చేయని మున్సిపల్ సిబ్బందికి మేమోలు తప్పవని హెచ్చరించారు. పన్నుల వసులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కొత్తగా ఏర్పాటు అయిన 4 మున్సిపాలిటీలలో జీపిల నుంచి అసెస్మెంట్‌కు సంబంధించిన రికార్డులన్నీ స్వాధీనం చేసుకోవాలన్నారు. హెచ్ ఎండిఏ పరిధి చెరువులు, కుంటల ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఆన్లైన్ ప్రక్రియకు సంబంధించి ప్రైమరీ, తుది జాబితాను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ట్రైనీ కలెక్టర్ మనోజ్, నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, టౌ న్ ప్లానింగ్ అధికారులు యూ, సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

దేశ ఆర్థికాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేట

ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారని, దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకమని డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, టి.యెన్.జి. ఓస్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో బుధవారం లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు అన్ని రకాల చట్టాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని, సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.యెన్.జి.ఓస్ ఆర్గనైజేషన్ సభ్యులు, న్యాయసేవా సిబ్బంది పాల్గొన్నారు.

జక్కాపూర్ పాఠశాల రాష్ట్రానికి ఆదర్శం

జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తూ జక్కాపూర్ పాఠశాల ఆదర్శంగా నిలుస్తున్నదని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అన్ని రకాల సౌకర్యాలతో కూడిన విద్యను అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ నెలలో పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం సిద్దిపేట జిల్లా రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తల్లిదండ్రులను ప్రోత్సహించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షౌకత్ అలీ మాట్లాడుతూ ఇక్కడి ఉపాధ్యాయులు కలిసికట్టుగా పనిచేయడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. తెలంగాణ గణిత ఫోరం నిర్వహించిన ప్రతిభా పరీక్షలో పదవ తరగతి విద్యార్థిని ఈర్ల సౌమ్య రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు, ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ నిర్వహించిన ప్రతిభా పరీక్షలో జిల్లా మొదటి, మూడవ ర్యాంకులు సాధించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఈ సంవత్సరం ప్రకటించిన ఎస్.ఎం.ఎం.ఎస్ ఫలితాలలో జిల్లా మొదటి ర్యాంకుతో పాటు 13 మంది ఉపకార వేతనానికి అర్హత సాధించారన్నారు. దీని కోసం కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని వేదిక ద్వారా ప్రత్యేకంగా అభినందించారు. విశ్రాంత ఉపాధ్యాయులు తోట మధుసూదన్ వివిధ సబ్జెక్టు పరీక్షలు, ఎస్ఎంఎంఎస్ లో విజయం సాధించిన విద్యార్థులకు అందరికీ కలిపి రూ.10 వేలు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రామస్వామి, నారాయణరావుపేట మండల విద్యాధికారి గౌరీ మోహన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరాకరిస్తూ సంతకాల సేకరణ

డంపింగ్ యార్డ్ వల్ల ప్రాంత ప్రజలకు నష్టాలు లేవని బహిరంగ చర్చకు రామ్కీ సంస్థ సిద్ధమా
ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ కే రాజయ్య





నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలో ప్యారా నగర్ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలంటూ ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ కే రాజయ్య సంతకాల సేకరణ చేపట్టారు. నల్లవల్లి కొత్తపల్లి గ్రామాలలలోని రైతులతో ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ కె రాజయ్య సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల గ్రామాలకు ఎలాంటి నష్టం వాటిల్లదని రాష్ట్ర ప్రభుత్వంగానీ రామ్కీ సంస్థగాని బహిరంగ చర్చకు సిద్ధమై రావాలని సవాలు విసిరారు ప్రాంత ప్రజలకు ఎటువంటి నష్టం లేకపోతే ప్రభుత్వం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఒప్పించి మెప్పించే ప్రయత్నం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రామ్‌కి సంస్థ చెబుతున్నవని పచ్చి అబద్ధాలన్నారు. గతంలో జవహర్ నగర్ ప్రాంతంలో కూడా ఇలాంటివి ఎన్నో తప్పుడు అబద్ధాలు చెప్పి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసినప్పటికీ సుమారు 20 కిలోమీటర్ల మేరకు నష్టం వాటిల్లుతుందని ఆ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను సిపిఎం పార్టీ బృందం ప్రత్యేకంగా ప్రాంతానికి వెళ్లి పరిశీలించిందన్నారు సుమారు 380 ఎకరాలలో జోహార్ నగర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి ఆ ప్రాంత ప్రజలకు తాగునీరు, వాతావరణ కాలుష్యం అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు మురుగువాసనలతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఎన్నో వ్యాధుల బారిన పడతారని ఆవేదన వ్యక్తం చేశారు అందుకే ప్యారానగర్ ఈ ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతం పచ్చని పల్లె వాతావరణం కలుషితం చేయడానికి ప్రాంత ప్రజలు, రైతులు వాస్తవాలు తెలుసుకొని డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు నిరసిస్తూ బుధవారం నాటికి 29వ రోజులుగా నిరవధిక సమ్మెలు చేస్తున్నారన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు దిగి రావడం లేదన్నారు. సామరస్యంగా శాంతియుతంగా చేస్తున్న నిరవధిక సమ్మెలకు దిగి రాకపోతే రానున్న అసెంబ్లీ సమావేశాల్లోపు ప్రభుత్వ అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ ఏర్పాటను రద్దు చేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన అసెంబ్లీ ముట్టడికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు గతంలో ఎర్రజెండా పోరాటాలతోనే సమస్యలు పరిష్కరించుకున్నామన్నారు. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసుకున్న మండల జాయింట్ యాక్షన్ కమిటీ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాంట్మెంట్ కోరనున్నామని, వారు నిరాకరిస్తే అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు నర్సింలు, నాగేశ్వరరావు, రాజయ్య మల్లేష్ గౌడ్, రామకృష్ణ, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
గురువారం | 06 మార్చి 2025 | www.navatelangana.com

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

- సీఐటీయూ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్



నవతెలంగాణ-జోగిపేట

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆర్ఎంఓకు కార్మికులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ మాట్లాడుతూ కనీస వేతనాలు పెంచాలి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు బి.మల్లేశం, సురేష్, మల్లేశం, శ్రావణ్, హరి, శేఖర్, బాగమ్మ, లక్ష్మి, అనసూయలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులే రేపటి భావి పౌరులు



నవతెలంగాణ-న్యాల్ కల్

శంశోల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలో డీఈఓగా క్రిష్ణ, ఎంఈఓగా సోయల్, హెచ్ఎంగా ప్రకృతిలు వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులు చేయాల్సిన విధులను నిర్వర్తించారు. పాఠాలు బోధించడంతో విద్యార్థుల్లో మరింత చైతన్యం వస్తుందని హెచ్ఎం విజయ్ కుమారి పేర్కొన్నారు.

అంతర్జాతీయ న్యూరో సదస్సుకు న్యూరో సర్జన్ డాక్టర్ కృష్ణ మూర్తి



నవతెలంగాణ-సంగారెడ్డి: గోవాలో ఈ నెల 6 నుంచి 9వ తేది వరకు జరగనున్న అంతర్జాతీయ న్యూరో సదస్సులో ప్రసంగిం చేందుకు హెూప్ న్యూరో కార్డియక్ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ టి.కృష్ణ మూర్తికి ఆహ్వానం అం దింది. ఈ సదస్సులో "న్యూరో సర్జరీలో అనుకో కుండా వచ్చే సవాళ్లు - వాటి పరి ష్కార మార్గాలు" అనే అంశంపై ప్రసంగించనునట్టు కృష్ణమూర్తి తెలిపారు. సంగారెడ్డి జిల్లా నుంచి పలు సందర్భాలలో అంతర్జాతీయ వేదికలపై ప్రసం గించడం అభినందనీయమని ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఇన్చార్జి ఎంపీడీవోగా అంజయ్య



నవతెలంగాణ-వట్పల్లి

వట్పల్లి మండల ఇన్చార్జి ఎంపీడీవోగా అంజయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు రెగ్యులర్గా విధులు నిర్వహించిన ఎంపీడీవో శశిప్రభ నెలరోజుల పాటు దీర్ఘ కాల సెలవుపై వెళ్లారు. దీంతో కోహిర్ ఎంపీడీవో కార్యాలయంలో సూప రిండెంట్గా విధులు నిర్వహిస్తున్న అంజయ్యను వట్పల్లి ఇంచార్జ్ ఎంపిడిఓగా నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా ఉత్తర్వులు జారీ చేశారు

సాగుకు పనికిరాని భూములను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజక వర్గంలో ఉన్న మొగుడంపల్లి మండలంలోని వివి ధ గ్రామాల్లో సాగుకు పనికిరాని భూము లను అధి.కారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామిరెడ్డి, తహశీల్దార్ హసీనా బేగం భూముల సాగు అవకాశాల పెంపుపై సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, భూసమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయికిరణ్, అగ్రికల్చర్ అధికారి సరస్వతి, రెవిన్యూ సిబ్బంది ఫిరోజ్ పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి .. శవమై తేలే



నవతెలంగాణ-న్యాల్కల్

గంగ్వార్ గ్రామ శివారులో ముల్తాని బాబా దర్గాను దర్శించుకునేందుకు వచ్చిన మహారాష్ట్ర లాతూర్కు చెందిన మృతుడు ఫైజాన్ (17) గంగ్వార్ చెరువులో స్నానం చేయడానికి వెళ్లి శవమైతేలాడు. ఈత రాకపోవడంతో చెరువులో నీటిలో మునిగి ఫైజాన్ మృతి చెందాడు. హద్నూర్ పోలీసులు ఉదయం నుంచి గజ ఈతగాళ్లను రప్పించి ముమ్మర గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతదేహాన్ని జహిరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు హద్నూర్ ఎస్సై చల్లా రాజశేఖర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

సీసీ రోడ్డు నిర్మాణపు పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఝరాసంగం

ఝరాసంగం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు పనులను బుధవారం పంచాయతీ కార్యదర్శి స్వప్న, కాంగ్రెస్ నాయకులు రాజు కుమార్ స్వామితో కలిసి ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పథకం కింద మంజూరైన రూ.15 లక్షలతో సుమారు 250 మీటర్ల పొడవున సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. ఈ పనుల ద్వారా కాలనీవాసులకు ఇబ్బందులు తొలగనున్నాయి. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు, గ్రామస్తులు రవి, కృష్ణ, ప్రకాశం, ఎండి ఖలీల్ మియా, హన్ను సాబ్, కేశన్న, యాదగిరి, భీమన్న, బసవరాజ్, శేఖర్, శ్రీధర్, ఎండీ వహాబ్, ఎండి నిజాముద్దీన్, బాలరాజు, యాదయ్య, సంగమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం డోరే కులస్తులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-న్యాల్కల్

డోరే కులస్తులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డోరే కుల పెద్దలు డిమాండ్ చేశారు. డోరె కుల పెద్దలు తెలంగాణ రాష్ట్ర మాజీ హెూం శాఖ మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్ సుశీల్ కుమార్ షిండేను డోరే కుల పెద్దలు ముంబైలో కలిశారు. తమ కులానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఎస్సీ బి యధావిధిగా కొనసాగించాలని, డోరె కులస్తులు సమస్యపై వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది . తెలంగాణలో మొత్తం డోరే కులస్తులు 6000 పైచిలుకుగా జనాభా ఉంటుందన్నారు. డోరే రాష్ట్ర అధ్యక్షులు దత్తు, వివిధ జిల్లా అధ్యక్షులు కులస్తులు పవన్ కుమార్ , బాలకృష్ణ తదితరులు ఉన్నారు .

ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావ రణంలో ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సంగారెడ్డి పాత బస్టాండ్ సమీ పంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పా టు చేసిన ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని బుధవా రం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షల కోసం 54 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలలో 34 వేల 614 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే లా అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీ క్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్లను, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలో తాగునీటి వసతి కల్పిం చడంతోపాటు వైద్య ఆరోగ్య సిబ్బంది, అత్యవసర మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్ష పూర్త యిన వెంటనే ఆన్స ర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రా లకు తరలించాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిం దరాం, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, సం బంధిత అధికారులు ఉన్నారు.

చాప్ట(కె)లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్ : నారాయణఖేడ్ మండలం చాప్ట(కె) ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయంపరి పాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యా యులుగా, మండల విద్యాధికారిగా, పీఈటీగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు హుషారుగా, చలాకిగా తమ బాధ్యతలు నిర్వహిం చారు. ఉపాధ్యాయులుగా ఘన్శం రెడ్డి, శ్రీనిధి, పూజ, అవంతిక, సంతోష్ రెడ్డి, సాయి, బద్దునాయక్, జగదీష్, అరవింద్, సంగమ్మ, నిఖిత, శ్రీనివాస్ రెడ్డి, అరవింద్, సునీల్ మొదలగు విద్యార్థులు పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంగ్రామ్ ఉపాధ్యా యులు విట్టల్, హరి సింగ్, బాబురావు, మారుతి, శంకర్ పా ల్గొన్నారు. చివరగా ప్రతిభ కనబరిచిన వి ద్యార్థులకు బహుమతులు అందిం చడం జరిగింది.

ప్రైవేట్ అప్పులు తీర్చడానికి రైతులకు రుణాలు మంజూరు చేయాలి

- న్యాయ సేవ అధికారి బి.రమేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

రైతుల ప్రైవేట్ అప్పులు తీర్చడానికి బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.రమేష్ అన్నారు. రైతుల ప్రైవేట్ అప్పులు తీర్చుకోడానికి ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకుల నుంచి రుణాలు పొంద వచ్చన్నారు. సంబంధిత బ్యాంకు వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ అర్హులైన రైతులందరికి "ప్రైవేట్ అప్పులు తీర్చుకోడానికి రుణాలు మంజూరయ్యే విధంగా చూడాలన్నారు. రైతులందరికీ, వారి ప్రైవేట్ అప్పులు తీర్చుకోడానికి సంబంధిత బ్యాంకులు పంట రుణాలకు అదనంగ మొదటి ప్రాధాన్యతతో దీర్ఘ కాళిక రుణాలు మంజూరు చేయాలన్నారు. అప్పు అవసరమున్న రైతులందరు వెంటనే బ్యాంకులలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఎదైన కారణంతో బ్యాంకులు రుణాలు మంజూరు చేయకపోతే అందుకు కారణాలను వ్రాత పూర్వకంగా రైతుకు తెలుపాలన్నారు. సంగారెడ్డి జిల్లాలో ప్రైవేట్ అప్పుల బాధతో ఉన్న రైతు లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వెంటనే వారి బ్యాంకులలో ఇలాంటి అప్పు కొరకు ధరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ గోపాల్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి శివ ప్రసాద్, రైతుల తరపున పాకాల శ్రీహరి రావు, అధ్యక్షులు, తెలంగాణ రైతు రక్షణ సమితి, కాసాల రాఘవేందర్ రెడ్డి, మంజీర రైతు సంఘం అధ్యక్షుడు పృథ్వీ రాజు, రైతు నాయకులు పాల్గొన్నారు

ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలి

- కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలి...
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని, వారిని పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కార్మికులకు ఇవ్వాల్సిన జీతాలు కూడా ఇవ్వకుండా కాంట్రాక్టర్లు కార్మికుల జీతాలలో కట్ చేస్తున్నారని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకుండా వ్యవ హరిస్తూ, వస్తున్న జీతాలు సరిపోక అనేక అవస్థలు పడు తున్నా, జీతాలు పెంచకుండా చోద్యం చూస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే పెరుగుతున్న ధరలకనుగుణంగా జీతాలు పెంచాలని, కాంట్రా క్ట్ కార్మికులను పర్మనెంట్ చేయలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎలీషా, నాయకులు అనిల్, జాఫర్, తదితరులున్నారు.

మిషన్ భగీరథలో ఫిల్టర్ బెడ్లు పాడై నీరు కలుషితం





నవతెలంగాణ-మునిపల్లి

మంచినీరు ఫిల్టర్ బెడ్లు పాడై మిషన్ భగీరథ నీరు కలుషితమవుతున్నాయి. మండలంలోని పలు గ్రామాలలో మిషన్ భగీరథ నీరు రంగు మారి ఎరుపు, పసుపు రంగులో వస్తున్నాయి. కలుషిత నీరు సరఫరా కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని బూసారెడ్డిపల్లి గ్రామం వద్ద మిషన్ భగీరథ వాటర్ ఫిల్టర్ నుంచి మునిపల్లి మండలంలోని 30 గ్రామాలకు మంచినీరు సరఫరా చేస్తారు. అయితే గత నాలుగైదు రోజుల నుంచి మిషన్ భగీరథ నల్లలలో నుంచి ఎరుపు పసుపు రంగులో మంచినీరు రావడంతో మండలంలోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే మిషన్ భగీరథ నీరు బిందెల్లో కానీ బకెట్లలో కానీ నిలువ ఉంచితే అడుగున ఎరుపు రంగు బురద పేరుకు పోతుందని, దుర్వాసన వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి కలుషిత నీరు తాగడం వలన ఎలాంటి వ్యాధులు వస్తాయేమోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలుషిత నీరు రాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిల్టర్ బెడ్లో సమస్యల రావడం వల్ల కలుషిన నీరు
ఎఈ అంగత్ కుమార్

ఈ విషయమై ఎఈ అంగత్ కుమార్ను వివరణ కోరగా కలిసిత నీరు వస్తున్న మాట వాస్తవమేనని భూసరెడ్డిపల్లి వద్ద ఉన్న మిషన్ భగీరథ ఫిల్టర్ వద్ద ఫిల్టర్ బెడ్లలో సమస్యలు రావడం వల్ల ఫిల్టర్ బెడ్లు పాడవడంతో ఇలాంటి సమస్య వస్తుందన్నారు. త్వరలో క్లీన్ చేయించి రేపటి వరకు మంచినీరు అందిస్తామన్నారు.

కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలి

- కనీస వేతనం అమలు కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు

నవతెలంగాణ- జోగిపేట

కనీస వేతనం అమలు కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతామని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి. సాయిలు డిమాండ్ చేశారు. బుధవారం జోగిపేట సిఐటియు కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు కష్టపడి పనిచేస్తున్న రాష్ట్రవ్యాప్తంగా కోటి 20 లక్షల మందికి నేటికీ కనీస వేతనం అమలు కావడం లేదన్నారు. పాలకులు ధరలు పెంచుతున్నారు తప్ప కార్మికుని వేతనం, సౌకర్యాల కోసం ఆలోచించడం లేదన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు కనీస వేతనం అమలు చేయకుండా సమావేశాలకి పరిమితం అయ్యిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికుల కోసం ఆలోచిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కనీస వేతనాల కోసం ఆలోచించడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ కనీస వేతన సలహా మండలిలో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. కార్మికులు సాధించుకున్న హక్కులను తగ్గించి పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. పెట్టుబడిదారులకనుకూలంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్మికులకు కనీస వేతనాలతో పాటు సౌకర్యాలు కల్పించాలని, మార్చి నెల ఒకటి నుంచి ఏడు వరకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్ నడుస్తుందని, ప్రతి కార్మికుని కలిసి చైతన్యం చేసి తమ హక్కుల కోసం కనీస వేతనం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కనీస వేతనం కోసం ఆలోచించకుంటే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కనీస వేతనం ఇవ్వాలని ఇతర సౌకర్యాలు పరిష్కరించాలని ఈ నెల 7న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్, నాయకులు నాగభూషణం, రాములు, ప్రభాకర్, శేఖమ్మ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి దశలో రాణిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

- గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సురేఖ



నవతెలంగాణ-జహీరాబాద్:బాలికలు విద్యార్థి దశలో కష్టపడి ఎవరైతే రాణిస్తారో వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సురేఖ అన్నారు. హెూతి కె గురుకుల పాఠశాలలో బుధవారం బాలికల అభివృద్ధి అనే అంశంపై సెమినార్ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ తాను కూడా చిన్ననాటి నుంచి కష్టపడి చదువుకున్నందుకే ఈ రోజు ఈ స్థాయికి ఎతగడం జరిగిందన్నారు. ఈ రోజు ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించడానికి కార ణం చదువేనన్నారు. ఆకాశం పైకి వెళ్లి నెలలు తరబడి అక్కడే ఉండి పరిశోధనలు చేస్తున్న సునీత విలియమ్స్తో పాటు అన్ని రంగాల్లో నేడు మహిళలు రాణిస్తున్నారన్నారు. పోలీస్ శాఖ నుంచి షాను బాయి సైబర్ నేరాలు పరిష్కా రాల గురించి అవగాహన కలిగించారు. సంగీత లక్ష్మీ విద్యా ర్థులకు వివిధ అంశాలలో మోటివేషన్ ప్రసంగం ద్వారా చైతన్య పరిచారు. డాక్టర్ ఐ.ప్రతాప్ కుమార్ మాట్లా డుతూ ఫైనాన్షియల్ లిటరసీ, లీగల్ లిటరసీ గురించి తెలి పారు. జెండర్ ఈక్వాలిటీ గురించి రాంచందర్ తమ ఉప న్యాసాల ద్వారా విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్య క్రమం ద్వారా పలు విషయాల పట్ల అవగాహన పొం దామని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఎంపీ సురేష్ షట్కార్కు కృతజ్ఞతలు



నవతెలంగాణ-జహీరాబాద్

నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమించినందుకు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్, నియోజకవర్గ ఇన్చా ర్జి మాజీ మంత్రి డాక్టర్ చంద్ర శేఖర్లకు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ ఆస్మా కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం హైదరాబాద్లోని వారి నివాసాలకు వెళ్లి శాలువలు కప్పి కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ మహిళా అధ్యక్షు రాలుగా నియమించినందుకు జహీరాబాద్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

మోడల్ స్కూల్లలో ప్రవేశాలకు కార్యాచరణ

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి:2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మోడల్ స్కూల్లలో విద్యార్థుల ప్రవేశాలను ప్రోత్సహిం చేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించుకోవాలని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్ పాల్స్ , విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ మినీసమావేశ మందిరంలో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మోడల్ స్కూల్లో విద్యార్థుల ప్రవేశాలను గరిష్ట స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమగ్ర శిక్ష పథకం కింద అందుతున్న నిధులు, వాటి వినియోగం, పాఠశాలల్లో జరుగుతున్న నిర్మాణ పనులు , పాఠశాల వారీగా సివిల్ వర్క్స్ పురోగతిని పరిశీలించి, ఇంకా పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ని ఆదేశించారు . మోడల్ స్కూల్ విద్యా ప్రమాణాలను పెంచేందుకు, విద్యార్థులకు మెరుగైన వసతులు అందించేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, టీఎస్ డబ్ల్యూ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-న్యాల్ కల్

విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల తగు జాగ్రత్తగా ఉండాలని హద్నూర్ ఎస్సై చల్లా రాజశేఖర్ అన్నారు . బుధవారం హద్నూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో సైబర్ నేరాలు, పలు అంశాలపై ఎస్సై రాజశేఖర్ అవగాహన కల్పించారు. అపరిచిత ఫోన్ కాల్స్ వస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులు ఫోన్ కొత్త యాప్ ఓపెన్ చేయ కూడదని తెలిపారు. అపరిచిత వ్య క్తుల పట్ల అప్రమత్తత ఉండాలి. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి. ఫోన్లకు దూరంగా ఉం డాలి. రానున్న వార్షిక పరీక్షలకు బాగా చదువుకోవాలని సూచించారు. పోలీసులు శామయ్య, సేవాలాల్, ఉపాధ్యాయులు అమృత్ విద్యార్థులు ఉన్నారు.



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



నవతెలంగాణ-వట్పల్లి

విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ పాఠశాల సిబ్బందికి సూచించారు. బుధవారం అల్లాదుర్గంలోని కస్తూర్బా పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించారు అనంతరము జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న భోజన విషయంలో నాణ్యత లేకపోతే సహించలేదన్నారు. నాణ్యతతో కూడిన భోజన అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు ప్రభుత్వం ఇటీవల డైట్ మిస్ చార్జీలను పెంచిన ప్రకారమే తధానుగుణంగా నాణ్యతతో కూడిన ఆహారాన్ని వడ్డించాలన్నారు. ఆయన వెంట ఎంఎడీవో చంద్రశేఖర్ పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ తదితరులు ఆయన వెంట ఉన్నారు

నారాయణపూర్‌లో స్వయం పాలన దినోత్సవం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె రవికుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఘనంగా స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. తోటి విద్యార్థుకు పాఠాలు బోధించారు. ఈ మేరకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుగా శివరాం, ఉపాధ్యాయులుగా భరత్, వర్షాంత్, ఆదిత్య అభిరామ్, చరణ్, తేజశ్రీ, గణేశులు వ్యవహరించారు. ఈ మేరకు పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహినంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రవికుమార్‌తో పాటు ఉపాధ్యాయులు కృష్ణ. సత్యనారాయణలు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి



నవతెలంగాణ-నిజాంపేట

మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్య అధికారి రాధకిషన్ బుధవారం సందర్శించారు. ఆయన పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎఐ క్లాస్ రూమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారికి ఎఐ క్లాస్‌లను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత, శ్రీకాంత్, భాను, బాల్ లక్ష్మీ , ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన మాసుల బాలయ్య (65) మృతి చెందాడు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని పార్టీ కార్యకర్తల చేత అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు చలిమేటి నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు, తాడెం మల్లేశం, మాసుల శివ, మాసుల నరసింహులు, శ్రీకాంత్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులకు అర్థిక సహాయం

నవతెలంగాణ-చేగుంట

మండలం లోని మక్కరాజిపేట్ కాంప్లెక్స్‌లో సిఆర్పిఎస్ విధులు నిర్వర్తిస్తున్న రమేష్ నాయక్ , శ్రీనివాస్ లు కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కన్ను మూశారు. ఇద్దరి కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ ప్రాంతంలోని వివిధ మండలాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు అందరూ ముందుకు వచ్చి రూ.1,93,000లు సేకరించి మృతుల కుటుంబాలకు అందజేశారు. రమేష్, శ్రీనివాస్ పిల్లల పేర్ల మీద ఫిక్స్ డిపాజిట్ చేశారు. దానికి సంబంధించిన పత్రాలను వారి కుటుంబ సభ్యులకు సిద్దిపేట జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. మండల విద్యా అధికారులు ఉదయ భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,వెంకట రాములు,వివిధ సంఘాల నాయకులు శశిధర్ శర్మ, మల్లికార్జున్, నరేందర్, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, అమర్నాథ్ రావు, రమణ రావు,నరసింహ, సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుండిగల్ యాదగిరి, వెంకటేశం, రమేష్, యాదగిరి, లచ్చిరం నాయక్, ఎల్లం, కనకయ్యలు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రథమ పరీక్షలు ప్రశాంతం



నవతెలంగాణ-నర్సాపూర్

ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు మొదటి రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. నర్సాపూర్ పట్టణంలో వివిధ పరీక్ష కేంద్రాలలో మొత్తం 877 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 811 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 66 మంది విద్యార్థులు పరీక్షలకు గెర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాకులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

ఇంటర్ పరీక్షలకు 869 మంది హాజరు



నవతెలంగాణ- జోగిపేట

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు బుధవారం మొత్తం 869 మంది హాజరైనట్లు ఇంటర్మీడియట్ పరీక్షల కస్టోడియన్ విట్టల్ తెలిపారు. జోగిపేటలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 272 మంది విద్యార్థులకుగాను 10 గైర్హాజరయ్యారు. కాగా 262 మంది హాజరయ్యారు. ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాలలో 255 మందికిగాను 4 గైహాజరుకాగా 251 హాజరయ్యారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో 365 మందికి గాను 9 గైహాజరు కాగా 356 మంది హాజరైనట్లు ఆయన తెలిపారు. మొత్తం 892 మంది విద్యార్థులకుగాను 23 మంది గైర్హాజరు కాగా 869 మంది హాజరయ్యారు. ఉదయం 8.45 వరకు విద్యార్థులు ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో కూడా నీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని ఈఎంసి అధికారులను బుధవారం ఎమ్మెలే సంజీవరెడ్డి ఆదేశించారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో నీటి ట్యాంకులు ప్రతినెల మూడుసార్లు శుభ్రపరచాలని 1, 11, 21 తేదీలలో ట్యాంక్‌లు శుభ్రం చేయాలన్నారు. ఏ గ్రామపంచాయతీలో నీటి సమస్య ఉన్న ఆ మండల అధికారి బాధ్యత అన్నారు. గ్రామంలో నీళ్లు వస్తున్నాయా..? లేదా..? పర్యవేక్షణ ఎంపీడీవోలదే.. గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రతినెల వాటర్ ట్యాంక్ శుభ్రత చేయించాల్సిందేనన్నారు. వాటర్ పైపు లీకులు పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సేటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాయవాది సంగన్న, గుండె రావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

కనీసవేతనం నెలకు రూ. 26 వేలుగా నిర్ణయించాలి

- 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ డ్రాఫ్ట్ కనీస వేతనాల జీవోలను సవరించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి,
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు



నవతెలంగాణ-నర్సాపూర్

కార్మికులందరికి కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, 73 షెడ్యూల్ పరిశ్రమ జీఓ లను విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజులు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నర్సాపూర్ ఏఎల్ఓ కార్యాలయం సబ్ ఆర్డినేటర్ విమలకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, కడారి నాగరాజులు మాట్లాడుతూ కనీసవేతనాల చట్ట సవరణ జరిగి 15 సంవత్సరాలు గడిచిన నేటివరకు తిరిగి 73 షెడ్యూల్ పరిశ్రమ జీవోలను సవరణ చేయకపోవడం కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. 2005 నుండి నేటి వరకు పెరిగిన ఆర్థిక భారలు, అధిక ధరల పెరుగుద్దలతో కొనుగోలు శక్తి లేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీ చాలని వేత నాలతో కార్మికులు విద్యా, వైద్యం అందు కోలేని పరిస్థులలో అప్పుల పాల వుతున్నారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభు త్వం వెంటనే కార్మికుల అవసరాలు, కొనుగోలు శక్తి పెరగాలంటే 73 షెడ్యూల్ పరిశ్రమ జీవోలను సవరించి కార్మికులకు నేటి పరిస్థితులకనుగుణంగా మార్చాలని డిమాండ్ చేశారు. లేదంటే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగభూషణం, కృష్ణ పాల్గొన్నారు.

కనీస వేతనాలు జీవోలను సవరించాలి

- కనీస వేతనం నెలకు రూ. 26 వేలుగా నిర్ణయించాలి



నవతెలంగాణ-మెదక్ టౌన్

కనీస వేతనాల డ్రాఫ్ట్ జీవోలను సవరించాలని, కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26,000/- నిర్ణయించాలని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు అజ్జమర్రి మల్లేశం డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మెదక్ అసిస్టెంట్ లేబర్ అధికారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్‌లో కనీస వేతనాలు డ్రాఫ్ట్ జీ.ఓలను 2023 జనవరిలో విడుదల చేసిందన్నారు. ఈ వేతనాల నిర్ణయం అశాస్త్రీయంగా ఉందన్నారు. ఐదు సంవత్సరాల ఒక సారి సవరించాల్సిన జీ. ఓలను 18 సంవత్సరాలు గడిచినప్పటికీ, ఇప్పటికీ సవరించలేదని వాపోయారు. 1957 సంవత్సరం 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (ఐ.యల్.సి) డాక్టర్ అక్రాయిడ్ ఫార్ములా ప్రకారం కనీస వేతనాలు నిర్ణయానికి ప్రతిపాదికగా ఉండాలని ప్రభుత్వ యజమాన్యాలు, కార్మిక సంఘాలు ఆమోదించాయన్నారు. రోజుకు కనీసం 2700 క్యాల రీల శక్తినిచ్చే ఆహారం కార్మికులు తీసుకోవాల న్నారు. 1992 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కరువు భత్యం కూడా ఇవ్వాల్సి ఉండగా అది అమలు కావడం లేదన్నారు. ఇవేమీ పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభు త్వం యాజమాన్యాలకి అనుకూలంగా కనీస వేతనాలు ఏకపక్షంగా విడుదల చేసిందన్నారు. దీన్ని అన్ని కార్మిక సంఘాలు ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేశాయన్నారు. అభ్యంతరాలు ఇచ్చి సంవత్సరం గడిసినా జీ.ఓలను సవరించి, కొత్త జీవోలు విడుదల చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుందన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక సంఘాలు ప్రతిపాదించిన వాటిపై నిర్ణయం తీసుకుని, 74 షెడ్యూల్డ్ విడుదల చేయాలని, కనీస వేతనాల సలహా మండలిలో కార్మిక సంఘాలన్నిం టికి ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో షౌకత్, రవి, తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాలకు మహేష్ గుప్త సహకారం

- మూడు బాధిత కుటుంబాలకు



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఉప్పునూతల రామగౌడ్, లింగంపల్లి యాదగిరి కుటుంబాలకు రూ.5 వేల చొప్పున రూ.10 వేలను జిల్లా పరిషత్ మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త బుధవారం అందజేశారు. ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, తాటి కిష్టయ్య, మంజుల శివ్వయ్య, గ్రామకమిటీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, బోల్ల సదానందం, ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్ చేతులమీదుగా బుధవారం బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామకమిటీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి బాధిత కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త సహకారం అందించడం గొప్పదని, గుండ్లపల్లి గ్రామస్తుల తరుపున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, నర్సిములు, కృష్ణారెడ్డి, డప్పు నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

బిజిలీపూర్‌లో ఆర్థికసాయం, నిత్యావసర సరుకులు

మండలంలోని బిజిలీపూర్ గ్రామంలో ప్రమాదవశత్తు మరణించిన నెల్లూరు సాయి కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తన స్వంతంగా రూ.5 వేల ఆర్థిక సహకారంతో పాటు ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులను మాజీ సర్పంచ్ చిట్యాల లక్ష్మీ బాలపోచయ్య,గొల్ల కృష్ణ, ఆంజనేయులు, గ్రామకమిటీ అధ్యక్షులు జయరాజు, పాజిల్ చేతులమీదుగా బాధిత కుటుంబసభ్యులకు బుధవారం అందజేసి అండగా నిలిచారు. సహకారం అందించిన మహేష్ గుప్తకు బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్ష, ముగ్గురు విద్యార్థుల గైర్హాజరు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం తొలి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షలో 74 రెగ్యులర్ విద్యార్థులు 6 గురు సప్లిమెంటరీ, మొత్తం మీద 80 మంది విద్యార్థులకు 77 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇద్దరు సప్లిమెంటరీ, ఒకరు రెగ్యులర్ విద్యార్థి పరీక్షకు గైర్హాజరయ్యారని కళాశాల అధ్యాపకులు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 85 మంది విద్యార్థులు ఉన్నారని, గురువారం నుంచి వారికి వార్షిక పరీక్షలు జరుగుతాయన్నారు.

కర్నాల్ పల్లి పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం కర్నాల్ పల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పిల్లలకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టబోయిన సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో డీఈఓ గా శ్రీరామ్, ఎంఈఓ గా శ్వేత, ప్రధానో పాధ్యాయులుగా ప్రణీత్, పి ఈ టి, ఉపాధ్యాయులుగా మేఘన, హారిక పూజ వ్యవహరించారు. టీచర్లుగా మారిన వీరందరూ పాఠాలను చక్కగా బోధించారు. ఆ తదుపరి కార్యక్రమంలో వారి అనుభవాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం కలుగుతుందని, క్రమశిక్షణ అలవడుతుందని, బాధ్యతలు తెలుసుకుంటారని, దీనివల్ల ఎంతో నేర్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు టి. బాలచందర్ , జే సంపత్ కుమార్, వి. కవిత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ వి. గౌతమి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-టేక్మాల్

మార్చి 21 వ తేది నుంచి జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని యువజన టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, కుసంగి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్‌లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుసంగి గ్రామంలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చైతన్య యూత్ ఆధ్వర్యంలో టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ సహకారంతో 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో లక్ష్యం పెట్టుకొని అందుకు అనుగుణంగా సాధన చేయాలని సూచించారు. 10వ తరగతి వార్షిక పరీక్షలకు చదవాలన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ మొగల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామగల్ల అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ నారాయణ గౌడ్,పాఠశాల చైర్మన్ సావిత్రమ్మ, ఉపాధ్యాయులు పాండురంగం, శకర్, మురళి,నాగేందర్,రమేష్ గౌడ్,సుభాష్, మల్లీశ్వరి, కల్యాణి, మల్లేశం, మొగులయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, చైతన్య యూత్,అంబేద్కర్ యూత్ కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, వెంకట్ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొడపాక పాఠశాలలో స్వయం పాలన



నవతెలంగాణ-పాపన్నపేట : మండల పరిధిలోని కొడపాక ఉన్నత పాఠశాలలో స్వపరిపాల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఇందులో డీఈఓగా గగన, ఎంఈఓగా మానస, హెచ్ఎంగా నిరీక్షణ, పనిచేయగా శృతి, హరిప్రియ, వికాస్, ప్రభాకర్, నవదీప్, మేఘన, కృష్ణ, ప్రవీణ్, గణేష్, విష్ణు, శాంసన్, శృతిక ఉపాధ్యాయులుగా పనిచేశారు. వీరి పనితీరును పాఠశాల హెచ్ఎం ఆరోగ్యం ఉపాధ్యాయులు ప్రవీణ్, నాగేశ్వరరావు, రమణ, వెంకటరెడ్డి, కె.వి.ఆర్ నాయుడు, జ్యోతి, రమేశ్, దత్తాత్రి, లక్ష్మినారాయణ, చంద్రశేఖర్ గౌడ్, ప్రసాద్ పరిశీలించారు.

జావిద్ అలీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు



తెలంగాణ-సంగారెడ్డి

జాతీయ మహిళా దినోత్స వం పురస్కరించుకొని టి.ఎన్జి ఓస్ జిల్లా అధ్యక్షులు ఎం.డి. జావిద్ అలీ ఆధ్వర్యంలో జిల్లా కాలెక్టరేట్ ఆవరణలో ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, డిఆర్ఓ జి. పద్మజా రాణి, డిఆర్‌డిఓ. ఎం.జ్యోతి ముఖ్య అతిదిలుగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ప్రతి సంవత్సరం జాతీయ మహిళా దినోత్సవన్ని ఘనంగా జరుపుకొని ఆటపాటలతో మానసిక ఒత్తిడిని దూరం అవుతుందన్నారు. మహిళలు అన్నిరంగాలలో ముందుండాలని తెలిపారు. కార్యక్రమాన్ని నిర్వహించినందుకు టీఎన్జీ వోస్ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు ఎం.డి.జావీద్ అలీ మాట్లాడుతూ మహిళలు ప్రతి సంవత్సరం మహిళ దినోత్సవం ఘనంగా జరిపే విధంగా టీ.ఎన్జీ.వోస్ తరపున ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మహిళా ఉద్యోగి మనులకు ఒత్తిడికి లోనవ్వకుండా తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.రవి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కసిని.శ్రీకాంత్, పి.వెంకటరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, నిర్మల రాజకుమారి, ఎం.డీ. ఖాజా గౌస్, వి.విజయ్ కుమార్, తాలూకా బాధ్యులు వెంకటేశం,యాధవరెడ్డి, ప్రమోద్,షకీల్, ఆంజనేయులు, జాశ్వ మాధ్యూసుదారాని, పి. లక్ష్మి వివిధ శాఖల మహిళా ఉద్యోగస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్‌తో విద్యాబోధన

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-వెల్దుర్తి

జిల్లాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్‌తో విద్యా బోధన కార్యక్రమం పక్కగా అమలు చేయడం జరుగుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మాసాయిపేట మండలంలో బుధవారం కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియన్ ఇంటిలిజెంట్‌తో విద్యాబోధన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్‌తో విద్యాబోధన కార్యక్రమం గురించి కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఆరు ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్‌తో విద్యా బోధన కార్యక్రమం అమలు జరుగుతున్నట్లు వివరించారు. తెలుగు చదవడం ఇంగ్లీషులో చదవడం మాట్లాడడం గణితంలో అడిషన్స్, సబ్ట్రాక్షన్స్, మల్టిప్లికేషన్, డివిజన్స్‌లలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి తప్పొప్పులను సరిచేసుకుంటూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్‌తో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ ప్రాథమిక పాఠశాలలో అమలు సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందని ఈ స్పందన దృష్టిలో పెట్టుకొని వచ్చే సంవత్సరం మరిన్ని పాఠశాలలో అమలు జరిగేలాగా చర్యలు చేపడతామన్నారు అనంతరం అంగన్వాడి సెంటర్‌ను పరిశీలించారు చిన్నారులందరికీ నాణ్యమైన పోషకాహారం అందజేయాలని అన్నారు. అంగన్వాడీలో చిన్నా రులకు బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందిం చాలని కోరారు. అంగన్వాడీల్లో తరగతి గదులు చిన్నారులను ఆకర్షించే విధంగా ఉండాలన్నారు చిన్నారులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను వినియోగించాలని సూచించారు. అంగన్వాడి పరిసరాల్లో దోమలు వ్యాపిం చకుండా చెత్తను శుభ్రపరచి చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను నేర్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలి

- జిల్లా విద్యాధికారి రాధాకిషన్



నవతెలంగాణ-కొల్చారం

విద్యార్థులకు గుణాత్మకమైన విద్యతోపాటు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. బుధవారం మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కేజీబీవీ, బీసీ హాస్టల్, రంగంపేటలోని ఎస్సి హాస్టల్‌లను సందర్శించారు. అనంతరం పాఠశాలల్లోని సమస్యలను విద్యార్థినీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాధాకిషన్ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని, నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే తరగతి గదులు విద్యార్థులకు ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగిం చాలన్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అంది వ్వాలన్నారు. మరుగుదొడ్లను శుభ్రంగా ఉండాలన్నారు. పాఠశాల హాస్టల్ పరిసరాలలో దోమలు వ్యాపించకుండా చెత్తను శుభ్రపరచాలని, అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రావు, సి ఆర్ పి సాయికుమార్ ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

వీధిలైట్లు పంపిణీ చేసిన మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్



నవతెలంగాణ-నర్సాపూర్

మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ బుధవారం రెడ్డిపల్లి గ్రామానికి తన వంతు సహాయంగా వీధి దీపాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య వచ్చినా తానున్నానంటూ ముందుకొచ్చి గ్రామస్తులకు భరోసా కల్పించి సమస్యను పరిష్కరించడంలో ముందుంటానన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల సేవే లక్ష్యంగా పని చేస్తూ ముందుకు సాగుతూ ప్రజల సమస్యలో భాగస్వామినై అండగా నిలుస్తున్నానని గ్రామ సేవకుడై ప్రజా సమస్యలను తీర్చుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్నానన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను మరెన్నో చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం, శేఖర్, ఎర్ర రాజయ్య, లక్ష్మణ్ గౌడ్, ప్రశాంత్, రవి పంచాయతీ కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ జెడ్పీటీసీ



నవతెలంగాణ-నార్సింగి

ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కష్టంతో కాకుండా ఇష్టంతో, ఆత్మ విశ్వాసంతో ఎలాంటి ఒత్తిడులకు లోను కాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఇష్టంతో చేసిన పని ఖచ్చితంగా మంచి ఫలితాన్ని ఇస్తుందని, విద్యార్థులు చదువు పట్ల మక్కువతో ఉండాలని, తమ వంతుగా పరీక్షలను మంచిగా రాయాలని, ఇంటర్ మార్కులు భవిష్యత్తులో పై చదువులకు, ఉద్యోగా లకు చాలా ఉపయోగపడతాయన్నారు. పరీక్షలకు హాజర వుతున్న విద్యార్థులు పరీక్షా సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, అనుమతి లేని వస్తువులు వెంట తీసుకుని వెళ్లవద్దని, కాపీలకు, చీటింగులకు పాల్పడితే తమ భవిష్యత్తును తామే పాడు చేసుకున్న వారవుతారన్న విషయాన్ని గుర్తుంచుకోవా లని సూచించారు. మండల కేంద్రంలోని ఇంటర్మీ డియట్ కళాశాల ఉత్తీర్ణత శాతంలో గత సంవ త్సరం జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచిందని, ఈ ఏడాది కళాశాలను జిల్లాలోనే మొదటి స్థానంలో నిలపాలని బాణాపురం కృష్ణా రెడ్డి విద్యార్థులను కోరారు.

నీట్ పరీక్ష నిర్వహణకు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-సిద్ధిపేట

మే 4న సిద్ధిపేట జిల్లా కేంద్రంలో నీట్ పరీక్షను నిర్వహించేందుకు అనువైన పరీక్ష కేంద్రాల కోసం బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల హై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మల్టీపర్పస్), ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి పరిశీలించారు. జాతీయస్థాయిలో నిర్వహించే ఈ నీట్ పరీక్ష కోసం నేషనల్ టెస్టింగ్ కమిటీ మార్గదర్శకాల ప్రకారం పరీక్ష కేంద్రాల్లో గల గదుల సంఖ్య, పార్కింగ్ సౌకర్యం, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, ఫర్నిచర్‌లను పరిశీలించారు. అన్ని సౌకర్యాలతో కూడిన మూడు సెంటర్లను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్, ఈడియం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగుకు నీటిని విడుదల చేయండి



నవతెలంగాణ-దుబ్బాక

భూగర్భ జలాలు అడుగంటడంతో బోరు బావుల్లో నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి వేసిన వరి పంటలను కాపాడాలని కోరుతూ బుధవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చేర్వాపూర్ వార్డు రైతులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. గతంలో రామసముద్రం, నల్ల చెరువు ల నుంచి వచ్చే నీళ్లతో పంటలు పండించేవారిమని, ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే తమ పంటపొలాలకు సాగునీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందించిన వారిలో రైతులు పుర్మ మహిపాల్ రెడ్డి, మూర్తి నరేష్ రెడ్డి, లింగాల మల్లేశం గుమ్మడిదల రాములు, ఇల్లం దేవీరెడ్డి, మూర్తి బాపురెడ్డి, పుర్మ మహిపాల్ రెడ్డి, దొంతుల బాలయ్య, మూర్తి రాజేందర్ రెడ్డి, చిట్టిపాక మల్లేశం పలువురున్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించండి



నవతెలంగాణ-గజ్వేల్

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని అడిషనల్ కలెక్టర్ గరీమీ అగర్వాల్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను, వంటశాలను ఆమె పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఎప్పటికప్పుడు వేడివేడి ఆహారాన్ని అందించాలని సూచించారు. ఆహారం వండేటప్పుడు తినే పదార్థాలలో వాటికి గడువు ఉందా లేదా ఒకసారి పరిశీలన చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా పరిశుభ్రత పాటించాలని ఆమె అధికారులకు, ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోనాపూర్ పంపుహౌజ్ నుంచి నీటి విడుదల చేయాలి

- ఎంపీ రఘునందన్ రావుకు వినతిపత్రం



నవతెలంగాణ-మర్కుక్

కొండ పోచమ్మ ప్రాజెక్టు గజ్వేల్ మండల పరిధిలోని పంపుహౌజ్ నుంచి నీటి విడుదల చేసి చేబర్తి, అంగడికిష్టాపూర్, మర్కుక్, శిగిరిపల్లి గ్రామ రైతులను ఆదుకోవాలని రైతులు మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు వినతి పత్రంను బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి అధ్వర్యంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన కాలువలో నీళ్ళు ఉండటంతో యాసంగిలో వరి నాట్లు వేశామన్నారు. కాలువలో నీళ్ళు లేకపోవడంతో వరి పంటలు ఎండిపోవడం జరుగుతుందన్నారు. ఎండుతున్న పంటలకు సాగునీరు అందివాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మర్కుక్ ఉపాధ్యాక్షులు టి.మహేశ్ గౌడ్,కొండ బాలకృష్ణ, వివిధ గ్రామాల రైతులు, తదితరులున్నారు.

ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించాలి



నవతెలంగాణ-గజ్వేల్

ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు పెరిక పరశురాం మాదిగ అన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం స్థాయి కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జస్టిస్ సమీన్ అక్తర్ మిషన్ రిపోర్టు ఈనెల 10న వస్తుందని చెప్పారు. నివేదికలో ఉన్న లోపాలను సవరించి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. ఎస్సీ వర్గాలు కాకుండా ఏబీసీడీలుగా వర్గీకరించాలని మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం తొమ్మిది శాతంగా ప్రకటించిన ప్రభుత్వం 11 శాతం రిజర్వేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మైసరాములు, బొమ్మన్ మహేష్, శ్రీహరి, రాజు, వినోదు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలను ఆర్థిక వనరులుగా మార్చాలి

- డీఎల్‌పీఓ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

గ్రామాల్లో చెత్త సమీకరణతో పాటు వేరు చేసిన వ్యర్థాలను ఆర్థిక వనరులుగా మార్చటంలో పంచాయతీ కార్యదర్శులు పనిచేయాలని హుస్నాబాద్ డీఎల్ పీఓ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఘన వ్యర్థాల నిర్వహణపై, కెపాసిటీ బిల్డింగ్ సెషన్‌పై సమావేశం నిర్వహించారు. ఘన వ్యర్థాల నిర్వహణ పై సాహస్ సంస్థ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. చెత్త సమీకరణ, వేరు చేయడం సిబ్బందికి సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ రమేష్, సాహస్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్‌లు చిన్న, సందీప్‌లు సంస్థ సూపర్ వైజర్‌లు బాలరాజు గౌడ్, వంశి, హాజీ బాబా, కనకరాజు, శశాంక్‌లు పాల్గొన్నారు.

సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి



నవతెలంగాణ-కొండపాక

సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని కొండపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, తిమ్మా రెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ప్రసన్నమణి అన్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన 75 సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. వాటిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి మాధవిలు మాట్లాడుతూ. నిత్యజీవితంలో సైన్సు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజశ్రీ, ధన్ గర్, యాదగిరి పాల్గొన్నారు.

పాఠశాల వంటగది దగ్ధం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట ప్రాథమిక పాఠశాలలో ప్రమాదవశాత్తు వంటగదిలో మంటలు వ్యాపించి గది డోరు, కొంత వంట సామాగ్రి దగ్ధమైంది. పాఠశాలకు అనుకొని ఉన్న రేకుల షెడ్డులో వంట చేసేందుకు వినియోగించే కట్టెల పొయ్యి ఆ పక్కనే కట్టెలు ఉండడం వల్లే ప్రమాదం జరిగినట్లుగా భావిస్తున్నట్లు ఎంఈఓ జే.ప్రభుదాస్ తెలిపారు. బుధవారం ఆయన పాఠశాల వంటగదిని పరిశీలించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు మధ్యాహ్న భోజన నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

గొప్పలు చెప్పడమే.. చేసింది శూన్యం

- దుబ్బాకకు నిధులు మంజూరు చేయడంలో మంత్రులు విఫలం
- బీఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీరాములు



నవతెలంగాణ-మిరుదొడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కువగా చేస్తున్నామంటూ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ సిద్దిపేట జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌లు గొప్పలు చెప్పుకోవడమే కానీ చేసింది శూన్యమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకం శ్రీరాములు అన్నారు. ఆయన మట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గంకు నిధులు ఇవ్వకుండా హుస్నాబాద్ నియోజవర్గానికి నిధులు తీసుకోవడం పొన్నం ప్రభాకర్కు సరికాదన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఇన్చార్జిగా ఉన్న కొండ సురేఖ దుబ్బాక నిధులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి



నవతెలంగాణ-కొండపాక

పరీక్షల సమీపిస్తున్న దృష్ట్యా విద్యార్థులను అన్ని అంశాల్లో తీర్చిదిద్ది సిద్ధంగా ఉంచాలని కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. మండలంలోని మెదినీపూర్, కుకునూర్ పల్లి, ముద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల స్థాయిని పరీక్షించి పలు సూచనలు చేశారు. సిలబస్ పూర్తిగా అయినందున రివిజన్ చేసి విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

- పలు సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్







నవతెలంగాణ-సిద్ధిపేట

ప్రశాంత వాతావరణంలో ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజున 10542 మంది విద్యార్థులకుగాను 9976 మంది హాజరయ్యారని, 566 మంది గైరాజర య్యారని, 95 శాతం విద్యార్థులు హాజరయ్యారని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, గరీమా అగర్వాల్, పోలీస్ కమిషనర్ అనురాధ, జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్ రెడ్డిలు జిల్లావ్యాప్తంగా పలు సెంటర్లను పరిశీలించారు. ఉదయం 8 గంటలకు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోగా, విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి కేంద్రాలకు నిర్వాహకులు అనుమతించారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. జనరల్ విభాగంలో 7628 విద్యార్థులకు గాను 7413 మంది విద్యార్థులు హాజరు కాగా, 215 మంది గైరాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 2914 మందికి గాను 2563 మంది విద్యార్థులు హాజరయ్యారని, 351 మంది గైరాజర్ అయినట్లు అధికారు తెలిపారు. పరీక్షా సెంటర్ ల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేశారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. జనరల్ విభాగంలో 156 మంది విద్యార్థులకు ఇద్దరు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరనట్టు పరీక్షల నిర్వహణాధికారి తెలిపారు. ఒకేషనల్ విభాగంలో నూరు శాతం విద్యార్థులు పరీక్షలకు హజరయ్యారని నిర్వహణాధికారి తెలిపారు.

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా మొదటి రోజు ముగిసాయి. కొండపాక మోడల్ స్కూల్, కొండపాక జూనియర్ కళాశాలలో రెండు సెంటర్లను ఏర్పాటు చేశారు. కొండపాక జూనియర్ కళాశాలలో 170 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 165 మంది మాత్రమే పరీక్షలు రాశారు. ఐదుగురు విద్యార్థులు గైరాజరయ్యారు. అలాగే కొండపాక మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 176 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 172 మంది మాత్రమే రాశారు. ఇక్కడ కూడా ఐదుగురు గైరాజరయ్యారు. కొండపాక మోడల్ స్కూల్ లో జరుగుతున్న పరీక్షలను జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ పరిశీలించారు.

నవతెలంగాణ-చేర్యాల

ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. చేర్యాల పట్టణ కేంద్రంలో జూనియర్ కళాశాల, సాంఘిక సంక్షేమ కళాశాల రెండు పరీక్ష కేంద్రాలు మండల పరిధిలోని ముస్త్యాల మోడల్ స్కూల్ మరో కేంద్రం ఏర్పాటు చేశారు. పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సందర్శించారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా ముగిసింది. 8:20 నిమిషాల నుంచి విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. హుస్నాబాద్‌లో ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. 704 మంది ఇంటర్ విద్యార్థులు ఉండగా 34 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. బాలికల జూనియర్ కళాశాలలో 239 మందికి 20 మంది విద్యార్థులు, మోడల్ స్కూల్ లో 263 మంది కి 10 మది విద్యార్థులు , ప్రభుత్వ బాలుర కళాశాల లో 202 మందికి 4 విద్యార్థులు గైరాజరైనట్లు చీఫ్ సూపర్డెంటెండ్ సదాశివం తెలిపారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-సిద్ధిపేట

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పరిశీలించారు. ప్రగతి జూనియర్ కాలేజ్, న్యూ జనరేషన్ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఏ పరీక్ష కేంద్రాల్లో ఎంతమంది విద్యార్థులు గైర్హాజరైనారు, సమయానికి పరీక్ష కేంద్రానికి పరీక్ష క్వశ్చన్ పేపర్లు చేరుకున్నాయా, పరీక్ష కేంద్రాల్లో ఇంకేమైనా వసతులు అవసరమో తెలుసుకొని, విద్యార్థులు పరీక్ష ప్రశాంతంగా, సౌకర్యవంతంగా రాసేందుకు గాలి, వెలుతురు సరిగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే అంద దివ్యాంగులు ప్రత్యేక సహాయకుల ద్వారా పరీక్ష రాసేందుకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లకు సూచించారు. ఎండలు అధికంగా ఉన్నందున ప్రతి పరీక్ష కేంద్రం వద్ద చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి ఉన్నారు.

వరిలో అగ్గి తెగులు పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

వరిలో అగ్గి తెగులు, కాండం తొలిచే పురుగు ఉధృతి అధికంగా ఉందని మండల వ్యవసాయ అధికారి నాగరాజు అన్నారు. బుధవారం పిడిచేడ్ గ్రామంలో వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అగ్గి తెగులు సోకిన వరి ఆకులపై కండే ఆకారంలో ఎర్రటి మచ్చ ఏర్పడి క్రమంగా ముదురు గోధుమ రంగులోకి మారి ఆకులు ఎండిపోతాయని పేర్కొన్నారు. దీని నివారణకు రైతులు నత్రజని (యూరియా) ఎరువుల వాడకాన్ని తాత్కాలికంగా ఆపివేయాలని కోరారు. వెంటనే ట్రైసైక్లోజోన్ మందును 0.6 గ్రా, కాసుగా మైసిన్ మందును 1.5 మి.లీ.ఐసోప్రో తయోలిన్ 1.5మి.లి. చొప్పున లీటరు నీటికి కలిపి రెండుసార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. అగ్గి తెగులు నివారణకు ట్రైఫ్లాక్సీస్ట్రోబిన్ ం టేబ్యుకొనజోల్ 80 గ్రా, అజాక్సిస్ట్రోబిన్ 16.7శాతం, ట్రైసైక్లోజోల్ 33.3 యస్‌పి 200 మి. లీ. లేదా పికాక్సిస్ట్రోబిన్, ట్రైసైక్లోజోల్ 400 మి.లీ. ఎకరానికి పిచికారి చేయాలన్నారు. అంతేకాకుండా కాండం తొలిచే పురుగు నివారణకు ముందస్తుగానే చిరు పొట్ట దశలో ఎకరానికి కార్టప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం యస్‌పి 400 గ్రా, క్లోరంట్రానిలిప్రోల్ 60 మి.లీ. లేదా ఐసో సైక్లోసిరమ్ 120 మి.లీ. పిచికారి చేయాలన్నారు. ఒకసారి తెల్లకంకులు ఏర్పడిన తర్వాత ఎలాంటి పురుగు మందులు పిచికారీ చేసిన ప్రయోజనం ఉండదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ గణేష్,రైతు లు, తదితరులు పాల్గొన్నారు.

అడ్వాన్స్ టెన్త్ పరీక్షలు జరుపుతున్న శ్రీ చైతన్యపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బత్తుల అభిషేక్ భాను



నవతెలంగాణ-సిద్ధిపేట

ప్రభుత్వా నిబంధనల ప్రకారం కాకుండా పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల తమ ఇష్టా రీతిగా పదవ తరగతి విద్యార్థులకు అడ్వాన్సుడ్ టెన్త్ పరీక్షలు నిర్వహిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బత్తుల అభిషేక్ భాను ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. వచ్చే సంవత్సరానికి ఇప్పుడే ముందస్తుగా పుస్తకాలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ముగుస్తున్న వేళ నూతన అకాడమిక్ పుస్తకాలు ఇప్పుడే తీసుకోవాల నడం ఎంతవరకు న్యాయమన్నారు. ఇప్పటికే జిల్లాలో ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్నారని, ఇప్పుడు తల్లిదండ్రు లను ఒత్తిడి తెచ్చి పుస్తకాలు అమ్ముతున్నా రని, విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అధికారులు ఇప్పటికైనా కార్పొరేట్ విద్యా సంస్థల వ్యవహారాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్, సాయి, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-సిద్ధిపేట

ఉదయాన్నే పారిశుద్ధ్య కార్మికుల హాజరు పరిశీలించిన అనంతరం కరీంనగర్ రోడ్డు వైపున పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ పరిశీలించారు. 31 వార్డులో పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తుండగా వార్డులో ఉన్న ఎండుటాకులు కనిపించగా వాటిని కాల్చవద్దని, సేంద్రియ ఎరువు తయారీ కేంద్రాలకు పంపాలని ఆదేశించారు. మంగమ్మ తోట వద్ద మురికి కాలువలలో సిల్ట్, పిచ్చి మొక్కలు, గడ్డి తొలగింపు పనులను పరిశీలించారు. 11వార్డులో దాసరి శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి వార్డులో పర్యటించారు. వార్డులో కొన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు వేయాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వార్డులో ఉన్న మంచి నీటి సరఫరా చేసే వాటర్ ట్యాంక్ పరిసరాల్లో చాల ఖాళీ స్థలం ఉందని, అందులో మొక్కలు నాటాలని సిబ్బందిని ఆదేశించారు. 1 వార్డులో పర్యటిస్తున్న సమయంలో మంచి నీటిని వృధా చేయటం, నల్లాలకు మోటార్‌లు బిగించటం గమనించి వెంటనే వారిని పిలిచి మంచి నీటిని వృధా చేయవద్దని సూచించారు. రానున్నది ఎండా కాలం దృష్ట్యా నీటిని వృధా చేయకూడదన్నారు. 27 వార్డులో కౌన్సిలర్ సద్ది నాగరాజుతో కలిసి పర్యటించారు. వార్డులో మురికి కాలువలు, యూజీడీ సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ దృష్టికి తీసుకురాగా, సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.

కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు

- సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడి చదువుతేనే ఉన్నత శిఖరాలకు చేరుతారని, శాస్త్రవేత్తలను, గొప్ప స్థాయిలో ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు విజయతీరాలకు చేరుకోవాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు చేసిన ప్రయోగ నమూనాలను క్షుణ్ణంగా పరిశీలించి అవి పనిచేసే తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎల్లప్పుడూ మన జీవితంలో శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని పేర్కొన్నారు. బేగంపేట విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి. ఉన్నతంగ చదువుకుంటేనే సమాజంలో విలువ గౌరవం ఉంటుందన్నారు. అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్యాలు, అతిథులు మంత్ర ముగ్ధులయ్యారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సైన్స్‌అధికారి కల్లేపల్లి శ్రీనివాస్, ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు సాదత్ అలీ, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సువర్ణ, మాజీ సర్పంచ్ ప్రవీణ్, సభాధ్యక్షులు నరేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాకు అనూహ్య స్పందన



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఏర్పాటు చేసిన ఉద్యోగ మేళాకు అనూహ్య స్పందన వచ్చింది. ఇండిగో విమాన యాన సంస్థలో డ్రైవర్లు, లోడర్ల జాబుల కొరకు ఏజీఐఎల్ఈ సంస్థ నిర్వహించిన ఇంటర్వ్యూల కోసం 129 మంది హాజరయ్యారు. హెవీ మోటర్ వెహికల్ డ్రైవర్ లుగా 60, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్లుగా 25 మంది, లోడర్లు 43, టెక్నీషియన్‌గా ఒక్కరినీ సెలక్ట్ చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

దేవాలయ ఉత్సవాలకు హరీశ్‌రావుకి ఆహ్వానం



నవతెలంగాణ-సిద్ధిపేట

పట్టణంలోని ప్రముఖ ప్రాచీన ఆలయం పాత వెంకటేశ్వర స్వామి దేవాలయ 55వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 8 నుంచి 12 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావుకి సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను ఆలయ నిర్వహకులు అందజేశారు. ఆలయ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆలయ నిర్వహకులకు సూచించారు.

-మీ కృషితోనే గండి చెరువు కు నీళ్ళు...

సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం ఎల్లయ్ పల్లి గ్రామ రైతులు, ప్రజలు సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో హరీశ్ రావుని కలసి ఆనందం పంచుకున్నారు. రంగనాయక సాగర్ ద్వారా మీ స్వంత ఖర్చులతో కాలువ తవ్వించి, పైపులు వేపించి గండి చెరువు నీళ్లు తెచ్చి ఎన్నో ఏళ్ల మా కలను నేరవేర్చిన మీకు కృతజ్ఞతలు తెలిపారు రైతులు. మార్చ్ నెలలో కూడా మీ దయ వాళ్ళన కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం నీళ్లతో పంట పొలాలకి నీళ్లు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు.

సిద్దిపేట ప్రాంతాన్ని ప్రభుత్వం ఎడారిగా చేయాలని చూస్తోంది

- ఇక్కడి నీటిని మళ్లిస్తున్న మంత్రులు
- తపాస్ పల్లి నీటిని మూడు రోజుల్లో నీళ్లు వదలకుంటే రాజీవ్ రహదారిని దిగ్బంధం చేస్తాం



నవతెలంగాణ-కొండపాక

రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ పాలనతో పంట పొలాలన్నీ ఎండిపోతున్నాయని కొండపాక మండలానికి తపాస్ పల్లి రిజర్వాయర్ డి 4 కాల్వ ద్వారా సాగునీరు అందించకుంటే రాజీవ్ రహదారిని దిగ్బంధం చేస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. బుధవారం కొండపాక మండలంలోని దమ్మకపల్లిలో ఎండిపోయిన పంటలను, బోసిపోయిన నీటి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి కొండపాక మండలంలోని పలు చెరువులకు కాలువల ద్వారా నీటిని నింపాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నీటిని ఇక్కడి ప్రాంత వాసులకు అందివ్వకుండా మంత్రులు తమ తమ జిల్లాలకు మళ్లిస్తున్నారన్నారు. ఇక్కడి రైతాంగాన్ని మోసం చేస్తూ దొంగచాటుగా నీటిని వారి జిల్లాలకు తీసుకెళ్తున్నారన్నారు. కొండపాక మండలంలో కాలువలకు ఇరువైపులా 6 ఎకరాలకు నీరంది పంటలు పండేవన్నారు. వెంటనే నీటిని విడుదల చేయాలని లేనిచో రైతులతో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాగల దుర్గయ్య, నూనె కుమార్, అనంతుల ప్రశాంత్, రాధా కిషన్ రెడ్డి, రాజిరెడ్డి , సంజీవరెడ్డి, రవీందర్ , సురేందర్ రెడ్డి , గోనె శ్రీనివాస్, కోడెల మల్లేశం తదితరులు ఉన్నారు

పదిలో రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించాలి: ఎంఈఓ



నవతెలంగాణ-దుబ్బాక

పదో తరగతి పరీక్షల్లో జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ర్యాంకుల్ని సాధించేలా విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలని ఎంఈఓ జోగు ప్రభుదాస్ అన్నారు. 'వేద అకాడమీ' ఆధ్వర్యంలో ఈనెల 1న నిర్వహించిన 'ఎస్ఎస్‌సీ టాలెంట్ టెస్ట్' లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లచ్చపేట మోడల్ స్కూల్‌లో ఎంఈఓ బహుమతులను అందజేశారు. లచ్చపేట మోడల్ స్కూల్ విద్యార్థులు ఎండీ.ఉస్నోద్దీన్‌కు ప్రథమ 1గ్రామ్ బంగారం, పీ.చంద్రికకు తృతీయ 4గ్రాముల వెండి, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సుహానకు ద్వితీయ బహుమతిగా 6 గ్రాముల వెండిని బహుకరించారు. వారు మాట్లాడుతూ.. విజేతలకు వేసవి సెలవుల్లో ఉచిత కంప్యూటర్ శిక్షణ, తరువాతి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 50 శాతం రాయితీతో కంప్యూటర్ శిక్షణ అందిస్తామని వేద అకాడమీ నిర్వాహకులు కారంపూరి ఉదయాకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్. బుచ్చిబాబు, ఉపాధ్యాయులు నాగరాజు,నరేష్,మదన్ మోహన్, వేద అకాడమీ డైరెక్టర్లు పీ.హరీష్ పలువురు పాల్గొన్నారు.

మట్టి మాఫియాపై పోలీసుల కొరడా



నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వం అనుమతి లేకుండా మట్టిని తవ్వి టిప్పర్‌లో నింపుకొని అక్రమంగా రవాణా చేస్తున్న జేసీబీని, టిప్పర్లను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, మర్కుక్ పోలీసులు కేసు నమోదు చేశారు. మండల పరిధిలోని కర్కపట్ల గ్రామానికి చెందిన సార శ్రీరాం, రషీద్ ఖాన్, గోండిల్ గణేష్, నూర్ అమీన్, బింగి రాజు, శంకర్ యాదవ్, మహమ్మద్ అలీ ఖాన్, బింగి నర్సింలు కర్కపట్ల గ్రామానికి చెందిన వారు. కాశమైన వెంకటేష్, గోపాల్ పూర్, నెల్లుట్ల నాగరాజువరామలింగంపల్లి , మొగుళ్ల నాగిరెడ్డి చీరాలకు చెందిన వారందరూ టిప్పర్ నెంబర్లు టీఎస్08యూడీ 0148, టీఎస్ 08యూ 5190, ఏపీ31టీఎన్ 0459, టీఎస్08యూఏ 7677 హిటాచి, ఒక జెసీబీ కలిపి కరకపట్ల గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తవ్వి టిప్పర్‌లో నింపుకొని అక్రమ వ్యాపారం చేయుచున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు మర్కుక్ పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. మర్కుక్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక , పిడిఎస్ రైస్ అక్రమంగా రవాణా చేసిన నిల్వ ఉంచిన, మట్టి తవ్వి అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 06 మార్చి 2025 | www.navatelangana.com

క్రీడలతో శారీరక, మానసిక ఆనందం

-జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కెడం లింగమూర్తి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల శారీరక ఎదుగుదలకు మానసిక ఆనందానికి తోడ్పడతాయని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కెడం లింగమూర్తి అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని సర్ సీవీ రామన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో స్పోర్ట్స్ డే , సంస్కృతిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా ఎదగాలంటే చక్కటి క్రమశిక్షణ అలవడాలంటే,శారీరక దృఢత్వం పొందాలంటే ఆటల్లో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. విద్యా, వైజ్ఞానిక, స్పోర్ట్స్ సాంస్కృతిక ఇలాంటి అనేక కార్యక్రమాల్లో విద్యార్థులు ప్రతిభను కనబరచడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరడానికి ఉపాధ్యాయుల కృషి ఎంతో గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఉపన్యాసకులు బి వెంకయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణ రెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

7న పోలీస్ స్టేషన్‌లో వాహన వేలం

-ఎస్ఐ అపూర్వ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

7న సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ కేసులో స్వాధీనం చేసుకున్న హుండాయ్ క్రెటా కార్‌ను వేలం వేయనున్నట్లు రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. వేలం పాటలో పాల్గొనే ఆసక్తి ఉన్నవారు. ఎక్సైజ్ సీఐను లేదా రూరల్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని, ఆ వాహనం అప్సెట్ ధర రూ.4 లక్షల 50 వేలు అని తెలిపారు. వాహనాన్ని బీడ్ చేసిన వారు 18శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు 25శాతం అమౌంటు చెల్లించాలని తెలిపారు

గదరాజు చందును అభినందించిన కేసీఆర్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం కడవేరుగు గ్రామానికి చెందిన డాక్టర్ గదరాజు చందును బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ బుధవారం ఎర్రవెల్లిలోని ఆయన ఫామ్ హౌజ్‌లో అభినందించారు. గదరాజు చందు ఇటీవల ఓయూ ప్రొఫెసర్ ఎం.గోనా నాయక్ పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్రంలో దొమ్మర కులస్తుల సంస్కృతి, సాహిత్య పరిశీలన అంశంపై పరిశోధన పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. సంబంధిత సిద్ధాంత తొలి గ్రంథాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవతో మాజీ సీఎం కేసీఆర్‌కు అందజేసి పరిశోధన విషయాలను వివరించారు. అనంతరం కేసీఆర్ స్పందిస్తూ తెలంగాణ ఆదిహిందూ జాతికులాల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ తెలంగాణ బిడ్డలపై ఉందని, గ్రామీణ ప్రాంత బిడ్డగా అరుదైన పరిశోధన జరిపిన చందును అభినందించారు.

పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొన్న హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

సిద్దిపేట రూరల్ మండలంలోని పెద్ద లింగారెడ్డిపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మ దయతో అన్నింటా శుభం చేకూరాలని ప్రార్థించారు. ఈ ప్రాంతం కాళేశ్వరం జలాలతో సస్యాశ్యామలం అవుతుందన్నారు. దేవాలయ వార్షికోత్సవంకు రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామచంద్రరావు, తిరుపతి, గ్రామ ముదిరాజ్ కుల సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని విద్యుత్ సౌదలో విద్యుత్ అధికారులకు, మహిళా ఉద్యోగులకు క్యాన్సర్ పట్ల అవగాహన సదస్సు నిర్వహించినట్లు యశోద హాస్పిటల్ మేనేజర్ వినయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీనాథ్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన పోలీసులు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ఇంటర్మీడియట్ ఫైనల్ ఎగ్జామ్స్ ప్రతి విద్యార్థి రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. బుధవారం గజ్వేల్ పరీక్ష సెంటర్ల వద్ద ఎగ్జామ్ రాయానికి వెళ్తున్న విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ ట్రాఫిక్ పోలీసులు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారికి ప్రోత్సాహంగా ఆల్ ది బెస్ట్ చెప్పి ప్రోత్సహించామన్నారు. సెంటర్ల వద్దకు ఆలస్యంగా రాకుండా సకాలంలో వచ్చి ఎగ్జామ్స్ రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జగదీశ్వర్, ట్రాఫిక్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఎంపీలకు సుదర్శనచక్ర శిఖర ప్రతిష్ఠ ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాముల పర్తి గ్రామంలో గల శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో ఈనెల 7, 8, 9, 10వ తేదీల్లో జరిగే వార్షికోత్సవం సందర్భంగా 9న సుదర్శన చక్ర శిఖర ప్రతిష్ఠ కార్యక్రమ ఆహ్వాన పత్రికను మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు ,మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కు బుధవారం అందజేశారు. బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి, ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్,బాలకృష్ణ, బీజేపీ నాయకులు తదితరులున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఊడెం సారిక శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ప్రజ్ఞాపూర్ గ్రామంలో వారు మాట్లాడుతూ.. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నాయకత్వంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. గత సంవత్సరం కాలంగా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాల అందిస్తున్నామన్నారు. మున్సిపల్ అభివృద్ధిపై పార్టీ అధిష్టానం ప్రత్యేక దృష్టి పెట్టినట్టు వారు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆదరణ పొందుతుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నారని వారు అన్నారు.

చదువుతోనే ఉన్నత భవిష్యత్తు



నవతెలంగాణ-బెజ్జంకి

చదువుతోనే ఉన్నత భవిష్యత్తుంటుందని, కష్టంతో కాకుండా ఇష్టపడి ప్రణాళికతో చదువుతే ప్రయోజకులవుతారని పోలీసులు విద్యార్థులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని గుండారం ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీం అధ్వర్యంలో నూతన చట్టాలు, సైబర్ నేరాలు, అపరిచిత వ్యక్తుల మాటలు, మహిళల రక్షణ చట్టాలు, సామాజిక మాధ్యమాల దుష్ప్రభావం, మత్తుపదార్థాల ప్రభావం వంటి అంశాలపై షీ టీం సభ్యులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా షీటీమ్ బృందం సభ్యులు కిషన్, హెడ్ కానిస్టేబుల్ జనార్దన్, జిల్లా షీ-టీం బృందం మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్ల ప్రవీణ్, లక్ష్మీనారాయణ, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

మా భూములు ఇవ్వం..



- మూడు రకాల డిజైన్ చేసి ముప్పు తిప్పలు పెడుతున్నారు
- కేటీఆర్ లబ్ధి కోసమే సూర్యాపేట సిరిసిల్ల హైవే రోడ్డు
- పెద్దల భూముల ప్రయోజనాల కోసం పేదల భూమి తీసుకోవద్దు
- మా భూమి పోతే బతుకుపోతుంది
- ఎకరానికి రెండు ఎకరాలు ఇవ్వండి
- చిన్న గుండవెల్లి గ్రామంలో రైతులు అధికాలతో వాగ్వాదం

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రహదారులకు పెద్దపీట వేస్తూ ప్రజలకు వాహనదారులకు రద్దీ లేకుండా సులువుగా ఉండే విధంగా రహదారులను నిర్మాణం చేపడుతున్నారు. అందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రహదారులు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ ఉన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రీజినల్ రింగ్ రోడ్డు విస్తరణ, నేషనల్ హైవే నిర్మాణం చేపడుతుంది. దీనిలో భాగంగా సూర్యాపేట నుండి సిరిసిల్ల వరకు కొత్త నేషనల్ హైవే మంజూరు అయింది.

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

సిద్దిపేట రూరల్ మండల పరిధిలో చిన్న గుండవెల్లి పుల్లూరు గ్రామాలలో నేషనల్ హైవే రోడ్డు ల్యాండ్ సర్వే పనులు అధికారులు వేగవంతం చేస్తున్నారు. 150 మీటర్ల వెడల్పుతో అధికారులు గుర్తులు ఏర్పాటు చేస్తూ నిర్మాణం చేపడుతున్నారు. పుల్లూరు గ్రామంలో ఐదు కిలోమీటర్ల పొడవు, చిన్న గుండవెల్లి గ్రామంలో మూడు కిలోమీటర్ల పొడవుతో నేషనల్ హైవే రోడ్డు పోతుందని అధికారులు తెలిపారు.

జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సూర్యాపేట సిరిసిల్ల హైవే కొత్త రోడ్డు పనులు సర్వే నిలిపివేయాలని బుధవారం సిద్దిపేట రూరల్ మండలం చిన్న గుండెవెల్లి గ్రామంలో రైతులు అధికారులను అడ్డుకొని వాగ్వాదానికి దిగారు. రైతులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉన్న చిన్నగుండ వెల్లి గ్రామ భూములు విలువ ఎకరానికి కోటి నుంచి రెండు కోట్లు ఉంటుంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రజల అవసరాల దృష్ట కొత్త జాతీయ రహదారి మంజూరు చేసి రైతుల భూములు లాక్కుంటున్నారు. గ్రామం చుట్టూ ఇప్పటికే రోడ్డు, కాలువలతో సగం భూమిని కోల్పోయి రోడ్డు పాలయ్యాము. ఇప్పుడు ఉన్న భూమిని కూడా రోడ్డులో పోతే బతకడానికి జాగా లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా అధికారులు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా గ్రామసభలు ద్వారా చర్చించకుండా వారికి నచ్చిన విధంగా సర్వే చేసి మా తాతలు మేము కష్టపడి సంపాదించిన జాగా మాకు దక్కకుండా రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజన కోసం పెద్దల భూములు బినామీల లబ్ధిల కోసం కొత్త రోడ్డు పంట పొలాల నుంచి తీసుకపోవడం బాధాకరమన్నారు.

అధికారులు ఇష్టం వచ్చిన రీతిలో వారికి అనుకూలంగా ఉన్న రాజకీయ నాయకుల చెప్పిన విధంగా సర్వేలు మారుస్తూ గ్రామ ప్రజలను రైతులను నిద్రలు లేకుండా చేస్తున్నారని అన్నారు. రోడ్డు నిర్మాణంలో రెండు పంటలు పండే భూములు కోల్పోతున్నామని సాగుకులేని భూములు నుంచి రోడ్డు తీసుకువెళ్లాలని తెలిపారు. మేము పంటలు పండించుకొని పిల్లలను చదివించుకుంటూ జీవనం సాగిస్తున్నాం. మా భూములు తీసుకుంటే ఎకరానికి రెండు ఎకరాలు ఇచ్చి ఉపాధి కల్పించాలని తెలిపారు. మా బతుకులు రోడ్డుపాలు చేస్తే ఊరుకునేది లేదని కలెక్టర్, ఎంపీ ,రహదారుల కేంద్ర మంత్రి నితిన్ గట్కారి దృష్టికి తీసుకు వెళ్లి మా గోస చెపుతామని అన్నారు. ప్రభుత్వం అధికారులు రైతుల పక్షాన పునరాలోచన చేసి న్యాయం చేయాలని కోరారు.

కూతురు పెళ్లి ఎలా చేయాలి



నాకు ఎకరం పొలం ఉన్నది. పంట పండించుకొని కొడుకు కూతురును పోషించుకుంటున్నానన్నారు. నా భర్త అనారోగ్యంతో చనిపోయారు. నాకు ఏ దిక్కు లేక భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. ఇప్పుడు ఎకరం భూమి రోడ్డు విస్తీర్ణంలో పోతుందని అధికారులు చెప్పడంతో నాకు బతకడానికి ఆధారం లేదని భూమి అమ్మి కూతురు పెళ్లి చేద్దామని అనుకున్న ఇప్పుడు ఏమి లేకుండా తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామ రైతు ఎడ్ల అమృత

ఉన్న నాలుగు ఎకరాలు పోయింది



బయట ఉపాధి దొరకక ఉన్న భూమి సాగు చేసుకుంటూ బతుకుతున్నాం. నాకు నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నది. పంట పండించుకుంటూ పంట మీద ఆధారపడి కుటుంబం సాగిస్తున్నామన్నారు. గతంలో రెండు ఎకరాలు ఓ పెన కెనాల్ కాలువకు పోయింది. ఇప్పుడు ఉన్న రెండు ఎకరాలు జాతీయ రోడ్డు నిర్మాణానికి తీసుకుంటున్నారు. బతకడానికి ఆధారం లేకుండా చేస్తు రోడ్డు మీద పడాల్సి వస్తుందన్నారు. మా భూమి మాకు కావాలి మేము భూమిని ఇవ్వము.

- రైతు కోటగిరి పూజా రాజు

రోడ్డు, కాలువలుతో భూమి పోయింది



భూమిని గుంజుకొని బతుకును ఆగం చేస్తున్నారని రైతు రాజిరెడ్డి వ్యక్తం చేశారు. నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. గతంలో కాలువల కోసం రెండు ఎకరాలు తీసుకున్నారు. ఇప్పుడు సూర్యాపేట సిరిసిల్ల హైవే రోడ్డు అంటూ 1:20 గుంటల భూమిని తీసుకుంటున్నారు. ఉన్న భూమి పోయిన తర్వాత బతకడానికి ఏమీ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దల బినామీల లబ్ధి కోసం స్వార్థ ప్రయోజనాల కోసం మా పేద ప్రజల భూములు లాక్కోవడం సరికాదని అన్నారు. మాకు బతకడానికి ఉపాధి చూపెట్టండి.

-రైతు రాజి రెడ్డి

పంటలు ఎండుతున్నా పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ

- రైతుల గోస పట్టని కాంగ్రెస్ నాయకులు
- ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట సిపిఎం పార్టీ ధర్నా
- పంటలకు నీళ్లు ఇచ్చే వరకు పోరాటం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సత్తిరెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

రైతులు వేసిన వరి పంటలు ఎండిపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు పట్టింపు లేదా అని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి ప్రశ్నించారు. బుధవారం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కొమురవెల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ఎండిపోతున్న పంట పొలాలకు నీళ్లు ఇవ్వాలని రైతులతో కలిసి ధర్నా నిర్వహించి ఇంచార్జ్ తహసీల్దార్ గోపాలరావుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ.. భూగర్భ జలాలు అడుగంటి రైతులు వేసిన వరి పంట పొలాలు ఎండిపోతున్నాయని, తపాస్ పల్లి రిజర్వాయర్‌లో నీళ్ల డెడ్ స్టోరేజ్‌లో ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. తమది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకొంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల పంటలకు కాలువల ద్వారా నీళ్లు ఇవ్వడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పంటలు పూర్తిగా ఎండిపోయాయని ఇప్పటికైనా డ్యాం నింపి కాలువల ద్వారా నీళ్లు విడుదల చేస్తే రైతులకు మేలు జరుగుతుందని సూచించారు. తపాస్ పల్లి డ్యాం ద్వారా చేర్యాల, మద్దూరు, దూల్మిట్ట, కొమురవెల్లి, ప్రాంత రైతులకు సాగు, త్రాగునీరు ఇబ్బంది లేకుండా నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్న అధికార పార్టీ నిర్లక్ష్యం వల్లే రైతులు నీళ్ల కరువుతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల గోస పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ పంటలకు నీళ్లు విడుదల చేసే వరకు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్, మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, బక్కెల్లి బాలకిషన్, నాయకులు నీల బిక్షపతి, సార్ల యాదయ్య, దాసరి బాలస్వామి, సొక్కం ప్రశాంత్, బాబు, తాడూరి నరేష్,రాజు,దాసరి శ్రీకాంత్, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు రక్షణ చట్టాలు తెలుసుకోవాల్సిందే..

- ఎస్సై విజయ్ భాస్కర్



నవతెలంగాణ-అక్కన్నపేట

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అక్కన్నపేట ఎస్సై విజయభాస్కర్ అన్నారు. బుధవారం జనగామ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని తెలియజేశారు. తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొన్న పూజల



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

సిద్దిపేట రూరల్ మండలం పెద్దాలింగారెడ్డి పల్లి గ్రామంలో బుధవారం పెద్దమ్మ తల్లి 5వ వార్షికోత్సవ మహోత్సవంలో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభం చేకూర్చాలని ఆ తల్లి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరినట్టు తెలిపారు. పెద్దమ్మతల్లి వార్షికోత్సవంకి వచ్చిన హరికృష్ణకు సంఘం పెద్దలు శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి, పూజల గోపిక్రిష్ణ, కాంగ్రెస్ మండల నాయకులు గరిపల్లి రాములు, కోదాది రమేశ్,దుర్గం రాజు, రామస్వామి, భాస్కర్, బాల్ రెడ్డి, ఎల్లం, రఘు,సాయి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ నంగునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు, గ్రీన్ ఛానల్ నుంచి ఐదవ తారీకు లోపు వేతనాలు చెల్లించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, 60జీవో అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 7న ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. నంగునూరు మండల కమిటీ అధ్యక్షులు దేవులపల్లి రాజమౌళి,నంగునూరు మండల కమిటీ ఉపాధ్యక్షులు పిల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి చిట్యాల కనకయ్య, కార్యదర్శి బిల్లం బాలయ్య, అంకని పర్శరాములు, దుబ్బుల శేఖర్, పిడిశెట్టి లక్ష్మి, పిడిశెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తా

- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు, కొమురవెల్లి

చేర్యాల మండలంలోని కమలాయపల్లి, అర్జున్ పట్ల, గ్రామాల రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలిపారు. ఈ సందర్భంగా చేర్యాల మండలంలోని కమలాయపల్లి, గ్రామం మీదుగా తపస్ పల్లి రిజర్వాయర్ దేవాదుల కాలువ, రంగనాయక సాగర్ కాలువలను మద్దూరు మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనగామ నియోజకవర్గంలోని కమలాయపల్లి, గ్రామం మీదుగా తపాస్ పల్లి రిజర్వాయర్ కాలువ, రంగనాయక సాగర్ కాల్వ రెండు ఉన్నాయి. దీంట్లో రంగనాయక సాగర్ నుంచి సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రజలకు సాగునీరు అందుతున్నాయని, తమకు కూడా సాగునీరు అందించాలని జనగామ నియోజకవర్గంలోని కమలాయపల్లి, అర్జున్ పట్ల, గ్రామస్తులు కోరడంతో కాలువల వద్దకు వచ్చి పరిశీలించి, అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. రైతులకు సాగునీరు అందించేందుకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలవనున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రైతులకు ఏ నష్టం లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చెట్యారి కమలాకర్ యాదవ్, చేర్యాల మాజీ జెడ్పీటీసీ కొమ్ము నరసింహ రావు, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, కంచ రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

అచ్చాయి పల్లిలో అటవీ కళాశాల కెరీర్ గైడెన్స్ కార్యక్రమం



నవతెలంగాణ-ములుగు

ములుగు మండల కేంద్రంలోని అటవీ కళాశాల, పరిశోధన సంస్థ (ఎఫ్‌సీఆర్ఐ)లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎస్ఎస్ శ్రీనిధి పర్యవేక్షణలో అచ్చాయిపల్లి గ్రామంలో మార్చి 3 నుండి 9వ తేదీ వరకు 40 మంది వాలంటీర్లతో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. శిబిరంలో భాగంగా మొదటి రోజు గ్రామంలో సర్వే నిర్వహించి, రెండవ రోజు పల్లె ప్రకృతి వనాన్ని శుభ్రం చేసి, అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక అంశాలను బోధించారు. మూడో రోజైన బుధవారం, హెచ్ఎండిఏ భాగస్వామ్యంతో గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న ఓస్టర్ అనే స్వచ్ఛంద సంస్థతో కలిసి గ్రామంలోని విద్యార్థులు, యువతకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనిధి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి. విద్యార్థుల్లో సామాజిక స్పృహ కలిగించాలనే ఉద్దేశ్యంతో ఈ వారం రోజుల ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులున్నారు.

నిరుపేద కుటుంబానికి బాసటగా 'శ్రేయోభిలాషి'



నవతెలంగాణ-ములుగు

అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఓ నిరుపేద కుటుంబానికి శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ సభ్యులు ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు. మండల పరిధిలోని తానేదార్‌పల్లి గ్రామంలో జామకాయల కనకయ్య ఇటీవల అకస్మాత్తుగా చనిపోవడంతో ఆయన భార్య పుణ్యవతి ఇద్దరు పిల్లలు అనాధలుగా మారారు. పుణ్యవతి కాళ్ల చేతులు చచ్చుబడి అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతూ ఉంది. ఆమెకు భర్త కనుకయ్యనే సేవలు చేసేవాడు. ఆయన మరణంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. విషయం తెలుసుకున్న శ్రేయోభిలాషి సేవ ట్రస్ట్ సభ్యులు ఆ కుటుంబానికి రూ.10వేల నగదు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ అధ్యక్షులు విష్ణు జగతి, ప్రధాన కార్యదర్శి పోరెడ్డి మల్లేశం, కోశాధికారి గంప ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి మొగిలి రాజశేఖర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు గ్రామ నాయకులు కర్ణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

త్రిశక్తి ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎఫ్డీసీ చైర్మెన్



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

ప్రజ్ఞాపూర్ త్రిశక్తి ఆలయాన్ని మాజీ ఎఫ్డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి దర్శించుకున్నారు. బుధవారం ప్రజ్ఞాపూర్ నాలుగో వార్డ్‌లో ఉన్న ఆలయాన్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దమ్మ మహంకాళి నల్ల పోచమ్మ దేవాలయాలు ఒకే చోట నిర్మించడం చాలా తక్కువగా కనిపిస్తాయన్నారు. అంగరంగ వైభవంగా అమ్మవారి పూజలు ఐదు రోజులు నిర్వహిస్తారన్నారు. త్రిశక్తి విగ్రహ దాతలు నాందాస్ గంగమ్మ భర్త వీరయ్య, మనవడు శాంతి వీర్, కుమారులు శరణప్ప, ఇందిరా ప్రభాకర్ అందించడం గొప్ప విషయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్. సి రాజమౌళి, కౌన్సిలర్స్ తలకొక్కులభాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, ఉప్పలమెట్టయ్య, మార్కంటి వరలక్ష్మి కనకయ్య, పంబాల అర్చనశివకుమార్, గుంటుకశిరీష రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ- జగదేవపూర్, మర్కుక్

మండల పరిధిలోని మునిగడప ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు బుధవారం స్వయం పరిపాల దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల విద్యాధికారి ఎం.మాధవరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె. కనకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్యామల మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాద్యాయులుగా చక్కటి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ఇవ్వడం చాలా సంతోషం అన్నారు. ప్రధానోపాధ్యాయులుగా సాన్వి, ఎంఈఓగా గోపీచంద్, డీఈవోగా తారక్, ఉపాధ్యాయులుగా భూమిక, సైనిక,అంకిత, ప్రణవి, విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ కృష్ణ ,భగవాన్ రెడ్డి, పద్మా, సంతోష,అశోక్,ఎస్తర్ రాణి తదితరులున్నారు.

నవతెలంగాణ-తొగుట

మండలంలోని గుడికందుల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాజం రెడ్డి స్వప్న హజరైనారు. డీఈఓగా నితీష్, మండల విద్యాధికారిగా యశ్వంత్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా రేవంత్, ప్రధానోపాధ్యాయురాలుగా విష్ణు ప్రియ, ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత ఉపాధ్యాయులు మహేష్,



బాల్ నరసింహులు, రాజేశం, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై తమ తోటి చదువుకున్న విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఎంఈఓగా గూళ్ళ సాయి చరణ్, హెచ్ఎం గా దేశెట్టి శరణ్య, పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రథమ ద్వితీయ కన్సోలేషన్ బహుమతులు ఇచ్చారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బూరుగు కనకయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణతో మెలిగి మంచి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండ శ్రీనివాస్,మాచర్ల భాస్కర్, విజయలక్ష్మి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్ధిపేట

స్థానిక కాకతీయ టెక్నో స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవంను విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. బిస్మాట్ స్టేట్ జనరల్ సెక్రెటరి (బడ్జెట్ స్కూల్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) జగ్గు మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులె ఉపాధ్యాయులైన వేళలో విద్యార్థుల్లో పది కాలాలపాటు గుర్తుకు వచ్చేవిధంగా ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన విద్యార్థులందరూ భవిష్యత్తులో వారు సమాజ సేవకై అంకితం కావాలని పిలుపునిచ్చారు.





విద్యార్థులు విద్యాశాఖ మంత్రిగా అక్షిక, పాఠశాల ప్రిన్సిపాల్‌గా మహన్య, డీఈవోగా విష్ణుప్రియ, ఎంఈఓ గా శ్రీనిధి, కరస్పాండెంట్ గా సుహన్ సిప, వ్యవహరించారు. అనంతరం ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని శివ వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హజరైన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే.శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ తోటి విద్యను అభ్యసించాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు . కలెక్టర్ సి.హెచ్ .ఇందు, డీఈవోగా అజయ్, ఎంఈవోగా సి.హెచ్. కనక లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలుగా సిహెచ్. దీపిక,





ఉపాధ్యాయులుగా కారుణ్య, ఉపాద్యాయులుగా ఇతర విద్యార్థులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుచిరెడ్డి, ఉపాధ్యాయులు కొత్త నరసింహారెడ్డి, తుమ్మ కుమార్, మధు, ముత్తయ్య, సృజన, పద్మజ, రమ్య, తదితరులున్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

ప్రభుత్వ స్కూళ్లలోనే చక్కని విద్య బోధన అందించడం జరుగుతుందని, ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారిలో అత్యధికులు సర్కార్ స్కూల్లలో చదువుకున్న వారేనని ఎంఈఓ జోగు ప్రభుదాస్ అన్నారు. బుధవారం దుబ్బాక మండల పరిధిలోని రఘోత్తంపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఎంఈఓ ప్రభుదాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులను అందజేశారు. హెచ్ఎం టీ.మంగ, ఉపాధ్యాయులు కే.పల్లవి,బీ. భాగ్యమ్మ, కే.కవిత, సీఆర్పీ టీ.నవీన్ కుమార్ పలువురున్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్‌ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంగం సభ్యులు బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి త్రిశక్తి విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్దమ్మతల్లి, నల్ల పోచమ్మ మాంకాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి, ఈ నెల 7, 8వ తేదీల్లో బోనాల ఊరేగింపు కార్యక్రమానికి రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యూత్ సభ్యులు కాటు కళ్యాణ్, ఎల్లా నరేష్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.



హరీశ్‌రావు లేఖతో నీటి విడుదల

నవతెలంగాణ-గజ్వేల్



పంట పొలాలకు సాగునీరు విడుదల చేయాలని హరీశ్ రావు రాసిన లేఖకు ప్రభుత్వం స్పందించి నీటిని విడుదల చేసిందని గజ్వేల్ మాజీ జడ్పీటీసీ పంగ మల్లేశం అన్నారు. బుధవారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో రైతులు సాగు చేసిన వరి పొలాలు ఎండిపోవడంతో చలించిపోయిన హరీష్ రావు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం వల్ల సమస్య పరిష్కారమైందన్నారు. అదేవిధంగా గజ్వేల్ నియోజకవర్గంలో నిండిపోతున్న పంట పొలాలకు నీటిని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గజ్వేల్ మండలంలో చాలా చోట్ల తాగునీరు సమస్యను అధికారులు స్పందించి పరిష్కారిచాలన్నారు.

మల్లం ఆశయాలను కొనసాగిస్తా

నవతెలంగాణ-గజ్వేల్



నిరంతరంగా ప్రజాసేవ చెయ్యాలనే లక్ష్యం గజ్వేల్ మాజీ ఎంపీపీ, కొలుగూరు మాజీ సర్పంచ్ మల్లం రాజుకు ఉండేదని ఆయన ఆశయాన్ని కొనసాగిస్తానని ఆయన సతీమణి మల్లం సుమతి అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం కొలుగూరు గ్రామంలో ఆయన విగ్రహాన్ని కుటుంబ సభ్యులతో కలిసి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు ఏ కష్టాలు వచ్చినా క్షణాల్లో అక్కడికి చేరిపోయి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేసే వారిని అన్నారు. గ్రామ సర్పంచిగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచినట్టు గుర్తు చేశారు. భవిష్యత్తులో మల్లం రాజు ఆశయాలను ఆయన సేవలను గుర్తుండే పోయేలా గజ్వేల్ మండలంకు సేవలందిస్తానని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, కొలుగూరు మాజీ సర్పంచ్ ప్రభాకర్,మున్సిపల్ బాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, మాజీ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్, సమీర్, తదితరులు మల్లం రాజు విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.

ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

నవతెలంగాణ-సిద్దిపేట

ఇల్లు లేని ప్రతినిరు వేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని కాంగ్రెస్ చిన్నకోడూరు మండలాధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మిస్తున్న ప్రదేశాన్ని తాను పరిశీలించానని, ఐకేపీ భవనం పక్కన ఇరుకుగా ఉన్న స్థలంలో నిర్మించే బదలు, తహసీల్దార్ కార్యాలయం రోడ్డు పక్కన విశాలంగా ఉన్న ప్రభుత్వ స్థలంలో నిర్మించాలని, ఆ స్థలానికి కేటాయించాలని కోరుతూ తహసీల్దార్ హరీ కిరణ్‌కి, నిర్మాణం సక్రమంగా జరిగేలా చూడలని ఎంపీడీఓ జనర్దన్‌కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్, ప్రశాంత్, భూపతి రెడ్డి, వెంకట్, వినోద్, నాగరాజు, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

